నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 11-2-2024 పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## పీవీకి భారతరత్న కృష్ణదాస్ హర్షం



**నరసన్నపేట, ఫిబ్రవరి 10,మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారత్ ను రూపొందించడంలో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు తన చివరి శ్వాస వరకు శ్రమించారని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పి.వి నరసింహరా వుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పీవీ వేసిన ఆర్థిక సంస్కరణల పునాదుల ఫలంగానే నేడు భారతదేశం ప్రపంచంలోనే మిగతా 2లో

# సైకో ప్రభుత్వం పోవాలి

### జనసేన - టీడీపి కూటమి గెలవాలి-రాబోయేది జనసేన
### - టీడీపి కూటమి ప్రభుత్వమే-ప్రజా సంక్షేమమే అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యం
### - జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు, కొణిదెల నాగబాబు.



**అనకాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో జనసేన - టీడీపి కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రానున్నదని, ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా ఆయన అనకాపల్లి పార్టీ కార్యాలయంలో శనివారం జన సైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లిని పట్టి పీడిస్తున్నవి ప్రధానంగా దోమలు, వైసీపీ నాయకులు అని సిగ్గు, యగ్గు వదిలేసి రోడ్ల పై గుండాల్లాగ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేసారు అని ప్రజలను ఓట్లు అడుగుతారని ఆయన అన్నారు. జన సైనికులకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రశ్నించడం నేర్పారని, మీ దగ్గరకు ఓట్లు అడగడానికి వచ్చే వైసీపీ నాయకులను ఈ ఐదేళ్ళలో ఏం అభివృద్ధి చేసారని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని అన్నారు. తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదం తయారీలో అనకాపల్లి బెల్లం వాడేవారని దానిని కూడా వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీను తిరిగి ప్రారంభించక పోగా అమ్మకానికి పూనుకున్నారని, ఫ్యాక్టరీ పై ఆధారపడిన లక్షలాది మంది రైతుల పొట్ట కొడుతున్నారని అన్నారు. మీ అనకాపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పేరు నేను ఉచ్చరించడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇలాంటి మంత్రిని నేను ఎక్కడా చూడలేదని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రిగా ఉంటూ అనకాపల్లికి ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారు చెప్పాలని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని ఇంత నీచమైన, నికృష్టమైన, బఫూన్ ప్రభుత్వం లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దొరికిందని, ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని దోచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి వ్యాపారం ఎక్కువైపోయిందని మిగతా 2లో

# ఏపీలో హామీల్ని గాలికొదిలేశారు

### సీఎం జగన్ తీరుపై విరుచుకు పడిన షర్మిల



**నాతవరం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:**మాట తప్పను.. మడను తిప్పనంటూ అధికారంలోకి వచ్చిన జగన్ "1 ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక ఇచ్చిన హామీల్ని గాలి కొదిలేశారని ఏపీసీసీ అధ్యక్షురాలు వర్మీల విరుచుకుపడ్డారు. శనివారం అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ములగపూడి గ్రామంలో ఆమె రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంత రం ఆమె మాట్లాడుతూ జాబ్ క్యారెండర్ అంటూ నిరుద్యోగుల్ని ఏపీ ప్రభుత్వం మోసం చేసిందని, మెగా డీఎస్సీ అని రగా విక్సీ చేశారని విమర్శించాడు. ప్రత్యేక హెూదాపై దృష్టి సాదించకుండా ఈ ఐదేళ్లూ 25 మంది ఎంపిలు గౌరీడలు కాశారా అని ప్రశ్నించా రు. ప్రత్యేక హెూదా కోసం ఎంపీలెందుకు రాజీనామాలు చేయలేదన్నారు. రెండు నెలల్లో ఎన్నికలుండగా డీఎస్సీ నోటిఫికేషనిస్తారా అని ప్రశ్నించారు.మద్యం విక్రయాల్లో టాప్ మద్యం అనేదే లేకుండా చేసి ఓట్లు అడుగుతావన్న జగన్ ఇప్పుడు మిగతా 2లో

### సామాన్యుల సేవ కోసమే
# సచివాలయ వ్యవస్థ

### ప్రజల బాగు కోరే ప్రభుత్వాన్నే ఎన్నుకోండి
### -రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
### రావివలసలో సచివాలయ భవనం ప్రారంభం



2 లో

### వైసీపీ పాలనలో
# అన్ని వైపుల అభివృద్ధి

### - కొత్త ప్రాధాన్య భవనాల ప్రారంభోత్సవాలతో గ్రామాల్లో వెలుగులు
### - రూ.17.18 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి
### - స్థానికుల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయించిన డిప్యూటీ సీఎం బూడి



**దేవరాపల్లి /కె.కోటపాడు, ఫిబ్రవరి,10, మేజర్‌న్యూస్:** ముండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ప్రాధాన్యత భవనాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. పౌరసేవల నిమిత్తం గ్రామాల్లో రూపుదిద్దుకున్న సచివాలయం భావనని స్థానిక సర్పంచులచే, రైతులకు మెరుగైన సేవలందించే దిశగా ఏర్పడిన రైతు భరోసా కేంద్రాన్ని స్థానిక రైతు చేత, వైఎస్ఆర్ గ్రామీణ ఆసుపత్రిని వైద్యుల చేత, ఇంటింటి కుళాయిలు ను స్థానిక మహిళల చేత మంత్రి ప్రారంభం చేయించారు. మంత్రి బూడి ముత్యాలనాయుడు హయంలో మాడు గుల నియోజక వర్గ వ్యాప్తంగా ఎనలేని అభివృధి నోచుకుందని , గతం లో ఎన్నడు ఇన్ని ప్రారంబోత్సవాలకు గ్రామాలూ మిగతా 2లో

### 'ఆడుదాం - ఆంధ్ర'
## ముగింపు వేదిక ఏర్పాట్ల పరిశీలన

### పలు సూచనలు చేసిన జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరానికి విచ్చేయుచున్నందున పీఎం పాలెం లో గల డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి ఏసీఏ-విడిసిఏ క్రికెట్ స్టేడియం నందు ఏర్పాట్లను పటిష్ట పరచాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నగరంలోని ముందుగా తాటి చెట్ల పాలెం, మర్రిపాలెం, ఎన్ఏడి, గోపాలపట్నం, వేపగుంట, చినముసిడివాడ వరకు రోడ్లు, పారిశుద్ధ్య పనులు పరిశీలించి, అనంతరం పీఎం పాలెం క్రికెట్ స్టేడియం ను జీవీఎంసీ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖ వేదికగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నందున మిగతా 2లో

### ఏపీఈపీడీసీఎల్‌కు
# రెండు జాతీయ అవార్డులు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** వినియోగదారులకు మెరుగైన సేవలతో నిరంతర విద్యుత్ ను సరఫరా చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపిఈపిడిసిఎల్)కు రెండు జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా (ఇప్పయ్) ఆధ్వర్యంలో కర్ణాటకలోని బెల్గాంలో శనివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏపిఈపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్ తరపున సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ డి చంద్రం ఈ అవార్డులను అందుకున్నారు. ఇంధన రంగంలో విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన సరికొత్త కృత్రిమ మేధ(ఏఐ), మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ వంటి అంశాలపై చర్చించేందుకు బెల్గాంలోని శూన్య ఫార్మ్ రిట్రీట్‌లో ఇప్పయ్ ఆధ్వర్యంలో '24వ రెగ్యులేటరీ %ఆ% పాలసీమేకర్స్ రిట్రీట్' పేరిట ఈనెల 8 నుంచి 11వతేదీ వరకు సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో భాగంగా శనివారం జరిగిన ఇప్పయ్ పవర్ అవార్డ్స్-2024 ప్రదానోత్సవ కార్యక్రమంలో ఇంధన రంగంలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడంలో ఉత్తమ పనితీరు కనబరచినందుకు ఏపీఈపీడీసీఎల్ జాతీయ స్థాయిలో అవార్డు ను కైవసం చేసుకొంది, దీనితో పాటు వినియోగదారుల్లో అవగాహన పెంపుదల అంశంలో మిగతా 2లో

# ఓటర్ల జాబితా నవీకరణలో జాగ్రత్తలు పాటించాలి

### ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా తుది పబ్లికేషన్ తర్వాత మార్పులు, చేర్పులు ఇతర సవరణల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా నవీకరణ తదితర అంశాలపై అదనపు సీఈవోలు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెందిర ప్రసాద్ లతో కలసి రాష్ట్రంలోని అందరు జిల్లా కలెక్టర్లతో వెలగపూడి సచివాలయం నుంచి ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ పోలింగ్ నకు అవసరమయ్యే ఉద్యోగులు, భద్రతా సిబ్బందిని సంసిద్ధం చేయాలని, ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి సంబంధించిన శిక్షణ పూర్తిచేయాలని చెప్పారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నూతన విధివిధానాల పట్ల వారందరికీ పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో తొలగింపులు ఉంటే 0.1 శాతం వరకు ఆర్ఓ పరిధిలో ఉంటుందని, ఆపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేయాలని స్పష్టం చేశారు. ఇంకా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేసిన ఏర్పాట్లు గురించి జిల్లాల వారీగా జిల్లా ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై 360 డిగ్రీ-సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రాంతాల వారీగా పోలింగ్ స్టేషన్లో మ్యాపింగ్, అక్రమ నగదు స్వాధీనం, వివిధ వర్గాల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారం పైనా చర్చ జరిపారు.జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ఎన్నికల సంసిద్ధత ప్రణాళిక గురించి వివరించారు. పెండింగ్ లో ఉన్న సుమారు 17వేల దరఖాస్తులను రోజు వారి పర్యవేక్షణ చేస్తూ పరిశీలిస్తున్నామన్నారు. ఎన్నికల విధులకు అవసరమయ్యే సిబ్బంది కోసం అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగుల డేటా ఎంట్రీ పూర్తి చేసినట్లు వివరించారు. అలాగే ఎన్నికల కోసం బందోబస్తు, రవాణా వాహనాలు, రూట్ మ్యాప్ లో తదితర అంశాలను ఇప్పటికే పూర్తి చేశామని స్పష్టం చేశారు. సిబ్బందికి తుది దశ ఎన్నికల శిక్షణ ఇవ్వాల్సి ఉందని, అలాగే జిల్లాలో 597 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని ఆయా చోట్ల తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ అహ్మద్, డీఆర్వో జేవీఎస్ రామ్మోహనరావు, ఆర్డివో సిహెచ్ రంగయ్య, ఉప కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పీడీ విద్యా సాగర్, జిల్లా పరిషత్ సిఇఓ వెంకటేశ్వర రావు, సిపివో లక్ష్మి ప్రసన్న, సీ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశ రావు ఉన్నారు.

# విశాఖలో లోకేశ్‌కు ఘన స్వాగతం

### శంఖారావం' సభకు భారీ ఏర్పాట్లు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు విశాఖ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శంఖారావం' కార్యక్రమం కోసం విశాఖ చేరుకున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులకు అభివాదం చేసిన అనంతరం రోడ్డు మార్గంలో మిగతా 2లో

# మూలకు చేరిన స్వచ్ఛభారత్ వాహనాలు



**కొత్తవలస, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** కొత్తవలస గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగుపడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వేల కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతు న్నారు. కానీ క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమం అమలు కాక పోవడం సమకూర్చిన వాహనాలు మూలకు చేరడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పెరిగిపో తుంది. లక్షలాది రూపా యలు విలువ చేసే వాహనాలు తుప్పు పట్టి మరుగున పడుతున్నాయి, దీనికి ఉదాహరణ మండలంలోని వీరభద్రపురంగ్రామం నిలుస్తుంది గ్రామంలోని పారిశుద్ధ పనులు నిర్వహణకు మూలకు చేరిన స్వచ్ఛభారత్ వాహనాలు కొత్తవలస గ్రామాలలో పారిశుద్ధ్య పనులు మెరుగుపడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వేల కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా రు. కానీ క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమం అమలు కాకపోవడం సమకూర్చిన వాహనాలు మూలకు చేరడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పెరిగిపోతుంది. లక్షలాది రూపాయలు విలువ చేసే వాహనాలు తుప్పు పట్టి మరుగున పడుతున్నాయి, దీనికి ఉదాహరణ మండలంలోని వీరభద్రపురంగ్రామం నిలుస్తుంది గ్రామంలోని పారిశుద్ధ పండ్లు నిర్వహణ చెత్త తరలింపునకు ప్రభుత్వం అందజేసిన రెండు ఆటోలు ఒక పూడిక యంత్రం మరమ్మతులు గురై తుప్పల్లో దర్శనమిస్తున్నాయి . లక్షలాది రూపాయలు మిగతా 2లో



**శనివారం కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలోఎంఎన్ఆర్ఈ సెక్రటరీ భూపిందర్ సింగ్ భల్లా నుంచి ఇప్పయ్ పవర్ అవార్డు స్వీకరిస్తున్న ఏపిఈపిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ డి.చంద్రం ( మేజర్‌న్యూస్-విశాఖపట్నం)**

# పీవీకి భారతరత్న కృష్ణదాస్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికంగా నాలుగవ బలవంతమైన దేశంగా రూపుదిద్దుకుందన్నారు. గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు స్వర్గీయ పీవీ నరసింహారావు గారికి భారతరత్న దక్కడం తెలుగు ప్రజలందరికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు.

# 'ఆడుదాం - ఆంధ్ర' ముగింపు వేదిక ఏర్పాట్ల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

ఆ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 13వ తేదీన ముగింపు ఉత్సవాలకు విచ్చేస్తున్న సందర్భంగా నగరంలో గల ప్రధాన కూడళ్ళ తో పాటు రోడ్లు, సెంట్రల్ మీడియన్ లలో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సెంటర్ మీడియన్ లలో మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లను క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పోతుల మల్లయ్య పాలెం వద్ద క్రికెట్ స్టేడియం ను సందర్శించి అక్కడ ఆడుదాం ఆంధ్ర ముగింపు ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు చేస్తున్న వేదిక పనులను పరిశీలించారు. వీక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా , స్టేడియం నందు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలన్నారు. తదుపరి పోతుల మల్లయ్యా పాలెం పరిసరాల ప్రాంతాలలో పారిశుధ్యం, రోడ్ల మరమ్మత్తులు, స్టేడియంలో పారిశుధ్యం పనులు తాగునీరు, విద్యుత్తు మొదలగు సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.రవి కృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, సిసిపి సురేష్ కుమార్, జోనల్ కమిషనర్ డి.లక్ష్మి, యుసిడి, పి.ఓ. కె .కనకమాలక్ష్మి, ఇ ఇ.శాంతి రాజ్, స్టేడియం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్‌కు

# రెండు జాతీయ అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహిస్తున్నందుకు కూడా ఏపీఈపీడీసీఎల్ అవార్డును సొంతం చేసుకుంది. ఏపిఈపిడిసిఎల్ కు రెండు జాతీయ అవార్డులు లభించడం పట్ల సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహకారంతో ఈపీడీసీఎల్ లో పలు రకాల పథకాల్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అత్యుత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ జాతీయ అవార్డులను సొంతం చేసుకుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో వినియోగదారులకి మరిన్ని నాణ్యమైన సేవలందిస్తూ, వాటిపై వినియోగదారులకు మరింత అవగాహన కల్పిస్తూ, మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి సైతం విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ, సంస్థను అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు కృషి చేస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి సిఎండి అభినందనలు తెలియజేశారు.

# విశాఖలో లోకేశ్‌కు ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్ఛాపురం బయల్దేరారు. శంఖారావం సభలో పాల్గొనేందుకు ఇప్పటికే ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి పార్టీ ముఖ్యనేతలు అక్కడికి చేరుకున్నారు.నారా లోకేశ్ ఫిబ్రవరి 11 నుంచి 'శంఖారావం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. 'యువగళం' పాదయాత్రలో పర్యటించని నియోజకవర్గాల్లో ఆయన పర్యటన సాగనుంది. మొదటి విడతలో 11 రోజుల పాటు రోజుకు మూడు చొప్పున ఉత్తరాంధ్రలోని 31 నియోజకవర్గాల్లో లోకేశ్ సభలు, సమావేశాలు నిర్వహిస్తారు. అనంతరం స్వల్ప విరామంతో మిగిలిన ప్రాంతాల్లో పర్యటించనున్నారు.

# మూలకు చేరిన స్వచ్ఛభారత్ వాహనాలు

(మొదటి పేజీ తరువాయి)

వెచ్చించి యంత్రాలు సమకూర్చిన అప్పటికి పంచాయతీ సిబ్బంది ఉపయోగించకపోవడం వల్ల వాహనాలు వృధాగా పడి ఉన్నాయి పాలకవర్గం అధికారులు స్పందించి వాహనాలను మరమ్మతులు చేసి ఉపయోగంలో తీసుకువచ్చి ప్రభుత్వ ధనాన్ని కాపాడవలసినదిగా పలువురు కోరుతున్నారు చెత్త తరలింపునకు ప్రభుత్వం అందజేసిన రెండు ఆటోలు ఒక పూడిక యంత్రం మరమ్మతులు గురై తుప్పల్లో దర్శనమిస్తున్నాయి . లక్షలాది రూపాయలు వెచ్చించి యంత్రాలు సమకూర్చిన అప్పటికి పంచాయతీ సిబ్బంది ఉపయోగించకపోవడం వల్ల వాహనాలు వృధాగా పడి ఉన్నాయి పాలకవర్గం అధికారులు స్పందించి వాహనాలను మరమ్మతులు చేసి ఉపయోగంలో తీసుకువచ్చి ప్రభుత్వ ధనాన్ని కాపాడవలసినదిగా పలువురు కోరుతున్నారు

## బాండ్ హెూల్డర్లకు వేదాంత రిసోర్సెస్ చెల్లింపులు

విశాఖపట్నం: లోహాలు, మైనింగ్ దిగ్గజం వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్, తమ బాండ్ హెూల్డర్లకు యుఎస్ 779 మిలియన్ డాలర్ల ముందస్తు చెల్లింపును చేసిందని రుణ పునర్వ్యవస్థీకరణ వ్యాయామంలో భాగంగా తిరిగి చెల్లింపులను పూర్తి చేసినట్లు తెలిపింది.బాండ్ హెూల్డర్లకు ముందస్తు చెల్లింపు బుధవారం జరిగిందని వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది.వి ఆర్ ఎల్ తన బాండ్‌హెూల్డర్‌లకు తిరిగి చెల్లింపులను ఫిబ్రవరి 7, 2024న పూర్తి చేసింది. బాండ్లల్లో కొంత భాగాన్ని రీడీమ్ చేయడానికి మరియు వారి మెచ్యూరిటీలను పొడిగించేందుకు వేదాంత రిసోర్సెస్ విజయవంతంగా బాండ్ హెూల్డర్‌లకు యూఎస్ డి 779 మిలియన్ల నగదును ముందస్తుగా చెల్లించింది. పునర్నిర్మాణానికి అంగీకరించిన బాండ్ హెూల్డర్లకు 68 మిలియన్ డాలర్ల సమ్మతి రుసుమును కూడా చెల్లించినట్లు కంపెనీ ఇంతకు ముందు తెలిపింది. వేదాంత తన భారీ రుణ భారాన్ని తగ్గించుకోవడానికి నాలుగు సిరీస్ బాండ్లను పునర్నిర్మించడానికి బాండ్ హెూల్డర్ల నుండి జనవరిలో సమ్మతిని పొందింది. ఈ బాండ్ల శ్రేణిలో 2024లో మెచ్యూరిటీకి సంబంధించి ఒక్కొక్కటి యు ఎస్ డి 1 బిలియన్లు రెండు, 2025లో ఒక యూఎస్ డి 1.2 బిలియన్ బాండ్ మరియు 2026లో ఒక యూఎస్ డి 600 మిలియన్లు ఉన్నాయి

# రాష్ట్రం నలబై ఏళ్ళు వెనక్కి



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 10(మేజర్ న్యూస్):బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు విజయనగరం పట్టణం 4వ మరియు 15వ డివిజన్ లలో మంగళ వీధి కోలనీ, యాత వీధి, అద్దేపల్లి వారి వీధి, చిన్న పల్లి వీధి, తెలకల వీధిమొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు శనివారంఇంటింటి ప్రచారం నిర్వహించారు.శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాలు, యువత, వ్యాపారస్తులు ఇలా ఏ వర్గం కూడా ఆనందంగా లేరని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించగలిగే శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, ఒక్క ఛాన్స్ అని అవకాశం ఇచ్చి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని 40 ఏళ్ళు వెనక్కి నెట్టి అంధకారంలోకి తీసుకువెళ్లిన జగన్ పాలనను అంతమొందించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సామాన్యుల సేవ కోసమే సచివాలయ వ్యవస్థ

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్: సామాన్య ప్రజల కష్టాలను తొలగించి, వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలన్న గొప్ప ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖ మం త్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గ్రామంలో ప్రజల సేవ కోసం పది మందికి పైగా సచివాలయ కార్యద ర్శులను, పెద్ద సంఖ్యలో వాలంటీర్లను నిరంతరం అందుబాటులో ఉంచారని, ఈ ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ యావత్ దేశానికి ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. చీపురుపల్లి మండలం రావివలసిలో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులు, దళారులు లేకుండా, ఎటువంటి లంచాలకు అవకాశం ఇవ్వకుండా, అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రతినెలా ఇంటి వద్దకే పింఛన్ పంపిస్తూ, వృద్ధులను, దివ్యాంగులను ఆదుకుంటున్నారని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కారణంగా ప్రజల ఆర్థిక స్థితిగతులు గణనీయంగా వృద్ధి చెందాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ గ్రామంలో ఎవరైనా చనిపోతేనే వేరొకరికి పెన్షన్ వచ్చేదని, కానీ తమ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రజల బాగోగులు చూసే ప్రభుత్వానికే అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వయసు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆధార్ కార్డులో తక్కువగా నమోదైన వారికి, వైద్య పరీక్షల ద్వారా వయసును నిర్ధారించి, పింఛన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీనికోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసి జిల్లా కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గ్రామ స్మశానానికి రోడ్డును మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంబేద్కర్ కమ్యూనిటి హాల్ మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎంపి బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి పిల్లలు కూడా బాగా వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడకుండా ఇంటివద్దనే పింఛన్లు పంపిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , జడ్పీ సీఈవో కే రాజ్ కుమార్, ఆర్డీఓ బి.శాంతి, ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, ఎంపీడీవో డి.శ్వేత, తాసిల్దార్ ఎన్ .ప్రసాదరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాసరావు, ఇప్పిలి అనంత్ , ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైకో ప్రభుత్వం పోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి విశాఖ జిల్లా లోనే ఎక్కువ ఉత్పత్తి అవుతుందని రాష్ట్రమంతా అంటున్నారని అందులో ఇక్కడ మంత్రికి కూడా వాటా ఉందని తెలిసిందని అన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరన్ హ్యాండ్ తో గంజాయి వ్యాపారాన్ని పెకిలిస్తామని అన్నారు. లా అండ్ ఆర్డర్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని, ఆక్రమణలు, కబ్జాలు చేస్తున్న వారందరినీ అరెస్ట్ చేసి జరిమానా వేసి మరీ వసూలు చేస్తామని హెచ్చరించారు. జగన్ అద్భుతమైన నటుడు అని, పచ్చి అబద్ధాలు కొరు అని భూ ప్రపంచంలో అంతడి వాడు మరొకడు లేడని అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వడం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యమని కొనియాడారు. అంతకు ముందు అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జి, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి ఎలాగో, ఇక్కడ కొడు గుడ్డు మంత్రి కూడా అలానే ఆక్రమణలు చేస్తున్నారని, విస్సన్నపేటలో 600 ఎకరాలు దోచుకుంటున్నారని అన్నారు. బీఆర్టి కాలనీలో 80 ఎకరాల ఢీ ఫారం భూములు అక్రమిస్తున్నారని, మండల పార్టీ ప్రెసిడెంటుల పేరుతో మైన్స్ లో దండుకుంటున్నారని, ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారని అన్నారు. మాకవరంలో ఐదు ఎకరాలు మంత్రి బంధువుల పేరిట క్వారీ ఏర్పాటు చేసుకున్నారని, జన సైనికులు పోరాడి క్వారీల్లో తప్పులను ఎత్తి చూపి ఇటీవల 8.16 కోట్లు జరిమానా కూడా వేయించారని అన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 20 వేల ఇండస్ట్రీస్ ఉన్నాయని, పరిశ్రమల శాఖ మంత్రి మన జిల్లాలోనే ఉన్నప్పటికీ 100 మందికి కూడా ఉద్యోగాలు ఇప్పించలే కపో యారని ఎద్దేవా చేశారు. మద్యం అమ్మకాలు, ఇసుక దోపిడీల కలెక్షన్ తాడేపల్లి గూడెం వెళ్ళే విధంగా రాష్ట్రంలో పాలన చేస్తున్నారని, రాష్ట్రంలో ఆస్తులను తాకట్టు పెట్టిన సైకో ముఖ్యమంత్రి అని అన్నారు. సర్వే రాళ్ళు పైన, పట్టాధార్ పాస్ పుస్తకాల పైన, ఇటీవల నిర్వహిస్తున్న సచివాలయం రిజిస్ట్రేషన్ లపైన జగన్ బొమ్మలెందుకాని, అధాని, అంబానిలకు వాటిని కూడా తాకట్టు పెట్టే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. స్వార్థం లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని, రాష్ట్రంలో ప్రజల మేలు కోరుతున్న ఏకైక వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసే న పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యారావు, ఉత్తరాంధ్ర జిల్లాల రాజ కీయ వ్యవహారాల కమిటీ ఇంచార్జి సుందరపు వెంకట సతీష్, అర్బన్ ప్రెసిడెంట్ వంశీ కృష్ణ యాదవ్, రూరల్ జిల్లా ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ బాబు, కొట్ని సూరిబాబు, సత్యారావు గెంజి, జనసేన వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

## బాబామెట్టలో కిడ్నాపింగ్ పాల్పడిన

# సుపారీ గ్యాంగు అరెస్టు

### విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు



విజయనగరం క్రైమ్ ఫిబ్రవరి 10(మేజర్ న్యూస్):విజయనగరం పట్టణం బాబామెట్టలో ఈ నెల 6న కిడ్నాపింగు పాల్పడిన సుపారీ గ్యాంగును అరెస్టు చేసి, వారివద్ద నుండి కిడ్నాపింగుకు వినియోగించిన ఒక మోటారు సైకిలు, ఒక కారు, తులంన్నర బంగారు వస్తువులు, ఫిర్యాదినిబెదిరించి, బలవంతంగా సంతకాలు చేయించిన ఖాళీ ప్రాంశరీ నోట్లు, ఖాళీ తెల్ల కాగితాలు, ఆధారు కార్డులు స్వాధీనంచేసుకున్నట్లుగా విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలోవిజయనగరం డిఎస్పీ ఆర్. గోవింగరావు వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పీ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ - విజయనగరం పట్టణం బొండెల గూడెంకు చెందినజోగ శివ కిషోర్ , జమ్ము నారాయణపురంకు చెందిన కటకోటి సతీష్ కుమార్ అనే వ్యక్తిషాపును అద్దెకు తీసుకొని, మంచినీటి సరఫరా చేసే వ్యాపారం నిర్వహించేవాడన్నారు. క్రమంలో ఇరువురి మధ్యస్నేహం ఏర్పడడంతో ఫిర్యాది అయిన జోగ శివ కిషోర్ వద్ద నుండి రూ.7లక్షలు అప్పుగా తీసుకున్నట్లు, సకాలంలోఅప్పును చెల్లించకపోవడంతో ఫిర్యాది జోగ శివ కిషోర్ కోర్టులో కటకోటి సతీష్ కుమార్ కేసు వేసినాడన్నారు. ఈఆర్థిక విషయాలపై ఇరువురి మధ్య గొడవలు జరగడంతో ఫిర్యాది తన వ్యాపారాన్ని బాబామెట్టకు మార్చి వేసాడన్నారు.జోగ శివ కిషోర్ పై ఆగ్రహించిన సతీష్ కుమార్ ఫిర్యాది జోగ శివ కిషోర్ ను కిడ్నాప్ చేసేందుకు అతనిస్నేహితుడ అయిన భీమిలికి చెందిన చుక్కా నూతన్ సాయి కుమార్ ను ఆశ్రయించగా, అతనికి ఈ తరహాదందాలకు పాల్పడే భీమిలికి చెందిన బంగారి గణేష్ పరిచయం చెయ్యగా, వారి గ్యాంగుతో కిడ్నాప్‌చేసేందుకు రూ. 7 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడన్నారు. సతీష్ కుమార్ ఫోను పే ద్వారా చుక్కానూతన్ సాయి కుమార్ కు దఫదఫాలుగా రూ. 15వేలు, బంగారి గణేష్ కు రూ.15వేలు అడ్వాన్సుగా పంపినట్లుగా విచారణలో వెల్లడయ్యిందన్నారు. నిందితులు ఫిర్యాది అయిన జోగ శివ కిషోర్ ను కిడ్నాప్ చేసేందుకు ఒక పథకాన్నిరూపొందించి, పథకం ప్రకారం ఫిబ్రవరి 6న బాబామెట్టకు గ్యాంగు సభ్యులు చేరుకొన్నారన్నారు. ఫిర్యాదికి వాటర్‌సరఫరా చేసేందుకు మారుతీ ఒమ్ని వ్యానులో బయలుదేరుచుండగా భీమిలికి చెందిన సురగల వరలక్ష్మి ,ఇద్దరు జె.సి.ఎల్. (జువినల్ కాన్ఫ్లిక్ట్ విత్ లా) ఎపి 35హెచ్ 2302 నంబరుగల మోటారు సైకిలుపై వచ్చి, మారుతీఒమినీ వ్యానుకు అడ్డంగా పడిపోయినట్లుగా నటించగా, నిందితులు ఎపి 39బిజి 2542 షిఫ్ట్ డిజైర్ కారులో వచ్చి,ఫిర్యాది జోగ శివ కిషోర్ ను బలవంతంగా కారులో ఎక్కించుకొని, పూసపాటిరేగ మైలాన్ కంపెనీ వైపు తీసుకొని వెళ్ళి,అక్కడ ఫిర్యాదిని కత్తితో బెదిరించి, 15 ఖాళీ ప్రాంశరీ నోట్ల మీదను, తెల్ల కాగితాలు మీదను, ఆధార్ కార్డు జెరాక్సుపైనసంతకాలు తీసుకొని, విచక్షణరహితంగా చేతులతో ముఖం మీద కొట్టారన్నారు. అంతేకాకుండా, ఫిర్యాది వద్దగలరూ.1500/- ల నగదు, తులంన్నర బరువుగల ఒక చైను, రెండు ఉంగరాలను కూడా బలవంతంగా తీసుకొని, ఫిర్యాదినిఅక్కడే విడిచిపెట్టి, వెళ్ళిపోయారని డిఎస్పీ ఆర్. గోవిందరావు తెలిపారు. బంగారి గణేష్ ఇప్పటికే ఆనందపురంపోలీసు స్టేషను పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడని, అతనిపై రౌడీ షీటు కూడా ఉందన్నారు.నిందితులందరూ ఒక ముఠాగా ఏర్పడి, ఈ కిడ్నాప్ కు యత్నించినారని, నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోను,రూ.1500/-ల నగదు, అర తులం బరువుగల 2 బంగారు ఉంగరాలు, తులం బరువుగల ఒక బంగారు చైను,ఎపి 35ఎహెచ్ 2302 మోటారు సైకిలు, ఎపి 39బిజి 2542 షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నామన్నారు.బంగారు వస్తువులను భీమిలి ముత్తూట్ ఫైనాన్స్ కుదవ పెట్టినట్లు, కారును ఒక్క రోజుకు అద్దెకు తీసుకొన్నట్లుగావిచారణలో నిందితులు అంగీకరించారని డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.ఈ కేసును తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో 2వ పట్టణ సిఐ కోరాడ రామారావుఆధ్వర్యంలో ఎన్ఐలు ఐ. దుర్గా ప్రసాద్, రాజేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది చాకచక్యంగావ్యవహరించి, కిడ్నాప్ కేసు మిస్టరీని చేధించారన్నారు. ఈ కేసు చేధనలో క్రియాశీలకంగా పని చేసిన అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారని డిఎస్పీ ఆర్. గోవిందరావు తెలిపారు. ఈ మీడియా సమావేశంలోవిజయనగరం 2వ పట్టణ సిఐ కోరాడ రామారావు, ఎస్ఐలు ఐ. దుర్గా ప్రసాద్, రాజేష్ మరియు ఇతర పోలీసుఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీలో హామీల్ని గాలికొదిలేశారు

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ ఆధ్వర్యంలో మద్యం అమ్ముతోందని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి... వాళు ం అమ్మితే అదే కోవాలి. స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం బ్రాండ్లు తాగి 20శాతం నుంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. తన పుట్టింటికి అన్యాయం జరుగుతుంకోండనే తాను ఏపీలో అరుగుపెట్టానని షర్మిల అన్నారు. భూకబ్జాలు అధికమైపోయా యని, కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వివంగత వైఎస్కు సీఎం పదవిచ్చిందని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఏపీలో బీజేపీకి ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఆ పార్టీయే రాజ్యాన్నేలు తోందన్నారు.టీడీపీ, వైసీపీలతో బీజేపీ ట్రయాంగిల్ లవ్ స్టోరీ గడుపుతోందన్నారు. రంద్రబాబు, జగన్ ఇద్దరూ కలిసి బీజేపీ కాళ్లు పట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పోలవరం, ప్రత్యేక హెూదా కావాలంటే కాంగ్రెసే గెలిపించాల న్నారు. ఇదీ మా రాజధాని అని చెప్పుకోడానికి కనీసం ఇక్కడ ఒక్క ఉరైనా ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల్లో పంచే దబ్బు తీసుకోండి అది మీ డబ్బే, కానీ రాష్ట్ర భవిష్యత్తును కోరుకునే వారంతా మాత్రం కాంగ్రెస్ కుఓటు వేయాలన్నారు. చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం కావచ్చ న్నారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు జేడీ శీలం, ఎం.పళ్లం రాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నేతలు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, విశాఖ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గొంప గోవింద్, తలారి సురేష్, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అన్ని వైపుల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నోచుకోలేదని ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. లంకెవానిపాలెం గ్రామంలో రూ 1.67 కోట్ల రూపాయల నాడు-నేడు నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, వారాడ గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయల ( ఉపాధి హామీ ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, రూ 20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను, ప్రారంభించారు.ఆర్.వై.అగ్రహారం గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయల ( ఉపాధి హామీ ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, ?20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రారంభించారు. సూర్రెడ్డి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని , ?60 లక్షల రూపాయిల నిధులతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించారు. రామచంద్రపురం గ్రామంలో బి.టి రోడ్డు రామచంద్రపురం నుండి లంకెవాని పాలెం వరకు... రూపాయలతో నిధులతో నిర్మించిన కె.సంత పాలెం గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయల ( ఉపాధి హామీ ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, రూ 20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రారంభించారు.జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటైలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు అదనపు నీటి అవసరాల నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. కె.కె.అగ్రహారం గ్రామంలో నూతనంగా 7 లక్షల రూపాయలతో నిర్మించిన సామాజిక భవనాన్ని, బొట్టవాని పాలెం గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటైలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు అదనపు నీటి అవసరాల నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. గొల్లలపాలెం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు ను ప్రారంభించారు. కింతాడ గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయల ( ఉపాధి హామీ ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, ?20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రారంభించారు. గుల్లేపల్లి గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయల ( ఉపాధి హామీ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ,జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటైలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు అదనపు నీటి అవసరాల నిమిత్తం 30 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్ ను,అంతర్గత సిసి రోడ్డును ప్రారంభించారు.గొండుపాలెం, మురుగుపాలెం గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయల ( ఉపాధి హామీ) నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, రూ 20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటైలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు అదనపు నీటి అవసరాల నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను 75 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించిన అంతర్గత సి.సి,రోడ్డును, మురుగుపాలెం నుండి గొండుపాలెం వరకు ?2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, మండలగ్రామ స్థాయి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వేసవిలో తాగునీటికి కొరత ఉండరాదు

## పాఠశాలల్లో వాచ్ మెన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ



శ్రీకాకుళం మేజర్ న్యూస్ పిబ్రవరి 10 : రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ ఆదేశించారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ఈ స్థాయి సంఘ సమావేశాల్లో 2,4,7 మరియు 1 స్థాయి సంఘాలకు ఛైర్ పర్సన్ అధ్యక్షత వహిస్తూ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి. వేంకటేశ్వర రావు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్ తో కలిసి సమావేశాలను నిర్వహించారు. అదేవిధంగా 6వ స్థాయి సంఘానికి ఉపాధ్యక్షులు సిరిపురపు జగన్మోహనరావు, 3వ స్థాయి సంఘం , 5వ స్థాయి సంఘ సమావేశానికి జంపు కన్నతల్లి అధ్యక్షత వహించి సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ రానున్న వేసవి కారణంగా ప్రజలకు ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశు ధ్యం అధికారులను ఆదేశించారు. 2వ స్థాయి సంఘ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ, జిల్లా నీటి యాజమాన్యసంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, చేనేత మరియు జౌళి శాఖ, ముఖ్య ప్రణాళికాధికారి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించి మరింత మెరుగ్గా సేవలు అందించాలని కోరారు. 4వ స్థాయి సంఘ సమావేశంలో విద్యా శాఖను సమీక్షిస్తూ జిల్లాలో నాడు-నేడు కింద పాఠశాలల రూపురేఖలు మార్చివేసిందన్నారు. ప్రతి పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫర్నిచర్, ఇతర ఎన్నో మౌళిక సదుపాయాలు ఏర్పాటుచేసిందని, ఖరీదైన సామగ్రి చోరీలకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వాచ్ మెన్ను కూడా ఏర్పాటు చేసి పాఠశాలల్లో రాత్రి వేళల్లో కాపలాదారులను నియమించేలా ఉత్తర్వులు జారీచేసిందన్నారు. కావున తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సంబందించి వారు వారి శాఖకు సంబందించి సమీక్షించారు. అనంతరం 7,1వ స్థాయి సంఘ సమావేశాలలో విద్యుత్ శాఖ, పంచాయితీ రాజ్ శాఖ, మరియు గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ప్రజా రవాణా శాఖల వారీగా సమీక్షించారు. తొలుత 6వ స్థాయి సంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన సిరిపురపు జగన్మోహనరావు ఎస్.సి. కార్పొరేషన్,సాంఘికసంక్షేమం ,బి.సి.సంక్షేమం,బిసికార్పొరేషన్ విభిన్న ప్రతిభావంతులు,నెడ్ క్యాప్ తదితర శాఖల ప్రగతిని సమీక్షించారు. 3వ స్థాయిసంఘ సమావేశంలో పశు సంవర్ధక, వ్యవసాయ, మత్స్య, పట్టు పరిశ్రమ, అటవీ,ఉద్యాన వన, వ్యవసాయ మార్కెటింగ్ తదితర శాఖలకు చెందిన ప్రగతిని ప్రగతిని సమీక్షించారు. 5వ స్థాయిసంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన జంపు కన్నతల్లి మహిళా,శిశు అభివృద్ధి, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖల పనితీరును, ప్రగతిని సమీక్షించారు. ఈ స్థాయిసంఘ సమావేశాలకు గౌరవ జడ్పీ ఉపాధ్యక్షులు సిరిపురపు జగన్మోహన రావు, గౌరవ జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సిఈఓ డి. వేంకటేశ్వర రావు డిప్యూటీ సిఈఓ ఆర్,వెంకట్రామన్ గారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటియాజమాన్య సంస్థల అధికారులు, మహిళా శిశు అభివృద్ధి సంస్థ, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.మీనాక్షి,జిల్లా విద్యా శాఖాధికారి వేంకటేశ్వర రావు, ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్. జయప్రకాష్ ఇతర శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు విరుచుకుపడ్డారు.

శనివారం అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ములగపూడి గ్రామంలో ఆమె రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంత రం ఆమె మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగుల్ని ఏపీ ప్రభుత్వం మోసం చేసిందని, మెగా డీఎస్సీ అని రగా విక్కీ చేశారని విమర్శించాడు. ప్రత్యేక హెూదాపై దృష్టి సాదించకుండా ఈ ఐదేళ్లు 25 మంది ఎంపిలు గౌరీడలు కాశారా అని ప్రశ్నించా రు. ప్రత్యేక హెూదా కోసం ఎంపీలెందుకు రాజీనామాలు చేయలేదన్నారు. రెండు నెలల్లో ఎన్నికలుండగా డీఎస్సీ నోటిఫికేషనిస్తారా అని ప్రశ్నించారు.మధ్యం విక్రయాల్లో టాప్ మద్యం అనేదే లేకుండా చేసి ఓట్లు అడుగుతావన్న జగన్ ఇప్పుడు సర్కార్ ఆధ్వర్యంలో మద్యం అమ్ముతోందని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి... వాళు ం అమ్మితే అదే కోవాలి. స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం బ్రాండ్లు తాగి 20శాతం నుంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. తన పుట్టింటికి అన్యాయం జరుగుతుంకోండనే తాను ఏపీలో అరుగుపెట్టానని షర్మిల అన్నారు. భూకబ్జాలు అధికమైపోయా యని, కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వివంగత వైఎస్కు సీఎం పదవిచ్చిందని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఏపీలో బీజేపీకి ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఆ పార్టీయే రాజ్యాన్నేలు తోందన్నారు.టీడీపీ, వైసీపీలతో బీజేపీ ట్రయాంగిల్ లవ్ స్టోరీ గడుపుతోందన్నారు. రంద్రబాబు, జగన్ ఇద్దరూ కలిసి బీజేపీ కాళ్లు పట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పోలవరం, ప్రత్యేక హెూదా కావాలంటే కాంగ్రెసే గెలిపించాల న్నారు. ఇదీ మా రాజధాని అని చెప్పుకోడానికి కనీసం ఇక్కడ ఒక్క ఉరైనా ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల్లో పంచే దబ్బు తీసుకోండి అది మీ డబ్బే, కానీ రాష్ట్ర భవిష్యత్తును కోరుకునే వారంతా మాత్రం కాంగ్రెస్ కువేయాలన్నారు. చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం కావచ్చ న్నారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు జేడీ శీలం, ఎం.పళ్లం రాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నేతలు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, విశాఖ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గొంప గోవింద్, తలారి సురేష్, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# బీజేపీ పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం చెయ్యాలి

## బిజెపి రాష్ట్ర గిరిజన మేధావులవిభాగం కన్వీనర్ పార్వతమ్మ

పాడేరు, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :బిజెపి పల్లెకు పోద్దాం కార్యక్రమం విజయవంతం చెయ్యాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మేధావులు విభాగం కన్వీనర్ కురుసా. పార్వతమ్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందులో బాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండల వాట్లమామిడి పంచాయతీ చోడిపల్లి గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమన్ని వంటలమామిడి శక్తి కేంద్ర ఇంఛార్జి సాగరి బాల రాజు ఆధ్వర్యంలోనిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పార్వతమ్మ పాల్గొని ఆమె మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రభుత్వం భగవాన్ బీర్సాముండా జయంతి సందర్భంగా పివిటిజి తెగల అభివృద్ధికి 24,000 కోట్ల రూపాయలు మంజూరు చేసారని,ఈ ప్రాంతంలో 42 మంది పివిటిజి లకు ఇల్లు మంజూరు చేసారని తెలిపారు. అనంతరం గ్రామ సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని పరిస్కారనికి అధికారుల ద్రుష్టి కి తీసుకోని వెల్లి సమస్య



పరిష్కారానికి కృషి చేస్తాన్నాని అన్నారు. ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన సోషల్ మీడియా కో



కన్వీనర్ నందోలి. శివకృష్ణ,బీజేపీ నాయకులు అరకు రమణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పర్యాటకుల కారు దగ్ధం



జి.మాడుగుల, ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్:తెలంగాణ నుండి అల్లూరి జిల్లా పర్యాటక ప్రాంతం లంబ సింగి వెళ్లి అరకు వెళ్ళడానికి తిరుగుప్రయనం అయ్యి వంజరి ఘాటిలో షర్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం అయ్యింది.తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల నుండి వచ్చిన పర్యాటకులు శనివారం లంబ సింగి ను సందర్శించి అరకు వైపు తిరుగు ప్రయత్నం అవుతూ వ%శీ%జరి ఘటి వద్దకు వచ్చేసరికి వారు నుండి ఒకసారిగా పొగలు రావడంతో అప్రమత్తమైన పర్యాటకులు కార్ నుండి దిగి పోయారు.క్షణాలలో కార్ కు మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధం అయ్యింది. ప్రమాద సమయంలో కారు లో ఐదు మంది ప్రయాణికులు ఉన్నారు ఈ ప్రమాదంలో కారు లో ఉన్న వారందరూ క్షేమంగా ఉన్నట్టు తెలిసింది

## ఖాజీపాలెం గ్రామంలో ఇంటి స్థలం పై వచ్చిన వార్తలు

# అవస్తావం.. గ్రామ సర్పంచ్ పీలా నరసింగరావు



అచ్యుతాపురం ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్: అచ్చుతాపురం మండలం ఖాజీపాలెం గ్రామ సర్పంచ్ పీలా నరసింగరావు మాట్లాడుతూ ఈ నాలుగు ఐదు రోజుల నుంచి ఖాజీపాలెం గ్రామంలో నగిరెడ్డి కనక ఇళ్ళు స్థలం పై పత్రికలో వచ్చిన వార్త తప్పుడు వార్త అని ఆమె పేరు గనిశెట్ట కనకకు భర్త బ్రతికే ఉన్నాడని అయితే వీరు ఇళ్ళు స్థలానికి ఎమ్మెల్యే కు గాని గ్రామ సర్పంచ్ అయిన నీలా నరసింగరావు కు ఎటువంటి సంబంధం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు.అమే ఇళ్ళు స్థలం పై సంబంధించిన ఆదికారులే ఎంక్వైరీ చేసినప్పుడు ఆమె భర్త అయిన జగన్నధం, పేరుపై ఇళ్ళు స్థలం, ఇళ్ళు స్దాలాలు ఉండడం వలన సంబంధించిన అదికారులు గతంలోనే ఎంక్వైరీ చేశారని దీని వరుకు సంబంధించిన వార్త పై గత నాలుగు రోజులుగా వార్తలు వస్తున్నాయిని కనుక వీలుఅయనంత వరుకు పాత్రికేయులు పూర్తి వివరాలు సేకరణ చేసి వార్త రాయాలని కోరుకుంటున్నాను.

## నేడు ఇచ్ఛాపురంలో ప్రారంభించే శంఖారావం కార్యక్రమం



భీమునిపట్నం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు నేడు 11/02/2024 ఆదివారం ఇచ్ఛాపురంలో శంఖారావం కార్యక్రమం మొదలు పెట్టడానికిశనివారం విశాఖపట్నం విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంలో వారికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు వారితోపాటు విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్, విశాఖ సౌత్ నియోజకవర్గ ఇన్చార్జు గండి బాబ్జి ఎస్ కోట నియోజకవర్గ ఇన్చార్జ్ కోళ్ల లలిత కుమారి, యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమారు , బండారు అప్పలనాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కే.ఏ.నాయుడు భీమిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు కొట్ని బాలాజీ తదితర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

# మెగా డీఎస్సీ విడుదల చేయాలి : సిపిఐ

దేవరాపల్లి ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ని విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో కార్యాలయానికి వెళ్ళనవ్వకుండా రెండు రోజులు ముందుగా పోలీసులు నోటీసుల పేరుతో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు వేమల కన్నబాబు అన్నారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని జగన్ ప్రభుత్వం చూస్తున్నదని నిరుద్యోగ యువత అంతా రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

# మాట తప్పని మనిషి ముఖ్యమంత్రి జగనన్న

## రాజ్య సభకు ఎమ్మెల్యే గొల్ల

### -జగనన్నకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి(మేజర్ న్యూస్)ఒక గ్రామీణ ప్రాంతంలో పేద కుటుంబంలో పుట్టిన పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావును భారత దేశంలో అత్యంత పెద్దల సభగా కొలవబడుతున్న రాజ్యసభకు నామినేటెడ్ కావడం పాయకరావుపేట నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలు, అభిమానులు సంతోషంలో మునిగిపోయారు. పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును పెద్దల సభకు పంపుతున్నట్లు నేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో ప్రకటించడంతో బాబురావు ఆనందానికి హద్దులు లేవు..! ఈరోజు నా జీవితంలో మరిచిపోలేనిదనీ, బాబురావు సంతోషం వ్యక్తం చేస్తూ ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా సీటు అసెంబ్లీకి పంపితే ఈనాడు నమ్ముకున్న జగనన్న నేరుగా రాజ్య సభకే పంపడం ఊహించలేనిదని సంతోషం మిత్రులతో పంచు కున్నారు. 1954లో పశ్చిమగోదావరి జిల్లా కొప్పలీలో పుట్టిన ఆయన ఎంఏ, ఎల్.ఎల్.బి చదివి పంచా యితీరాజ్ శాఖలో వివిధ వాదాల్లో పనిచేయడమే కాకుండా విశాఖ జిల్లాలో 11సం.లు పాటు జిల్లా అధికారిగా పనిచేశారు. 2009, 2012, 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఎన్నికవ్వడం రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన పార్టీలో ఎమ్మెల్యే పదవి రాజీనామా చేసి వెళ్లడం ఇటువంటి త్యాగాలని ఈనాటి పెద్దల సభకు బాబురావు నడిపించే జగనన్న ప్రభుత్వంలో సీనియర్గా ఉన్న ఆయనకు మంత్రిపదవి వస్తాదని ఆశతో ఎదురు చూసిన విషయాలు తెలిసినవే..! కొన్ని పరిస్థితులు రీత్యా అవకాశం



రాకపో యినా ఈనాడు శభాష్ బాబురావు అన్న అంటూ నమ్ముకున్నందుకు తనకు తాను తగ్గించుకున్నందుకు పెద్దల సభకు నేరుగా వెళ్లడం ఆయనకు కలిసి వచ్చిందే కాదు పాయకరావుపేట నియోజకవర్గానికి ఊహించిని పరిణామని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే గొల్ల బాబురావు కృతజ్ఞతలు తెలిపారు. బాబురావుని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాబురావు అన్న ఎప్పటికీ నీకు అండగా ఉంటానని చెప్పి అభినందించారు. బాబురావు రాజ్యసభ పంపిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో పాయకరావుపేట నియోజకవర్గంలో అభిమానులు, పార్టీ నాయకులు ఆనందంలో మునిగిపోయారు

# జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమేశంఖారావం

## మాజి మంత్రి అరకు తెలుగుదేశం

### పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి10,మేజర్ న్యూస్ :జగన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాదమే శాంఖరావ మని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రంలో తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి అయన మాటా డుతూ...జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం. యువగళం, పాదయాత్రలో నియోజ కవర్గాల్లో పర్యటిస్తూ ప్రజలకు వివరిస్తూ చైతన్యం పరుస్తున్నారని, ఇప్పుడు శంఖారావం అనే నినాదంతో ముందుకు సాగుతు జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, వివరిస్తూ ఎక్కడి కక్కడ ఎండగడుతున్నారని అన్నారు.నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా,నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకె టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారని అన్నారు ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని, జగన్ మాయ మాటలకు మోసపోయినా రాష్ట్రప్రజలు మేల్కొంటున్నారని అన్నారు .ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు . ఒక్క రోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారని,శంఖారావం ద్వారా బాబు హామీ-భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని అన్నారు, ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో లోకేష్ పర్యటించారని,జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారని,వైఎస్సార్‌సీపీ నేతల అవినీతి, అన్యాయాలకు వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని గుర్తు చేశారు,జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారని. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జన సేన కూటమి గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు

# ఘనంగా గూటూరు శ్రీను పుట్టినరోజు వేడుకలు



పాయకరావుపేట ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్.వైకాపా నాయకుడు,పాయకరావుపేట మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆయన అభిమానులు, వైకాపా నాయకులు,కార్యకర్తలు పాయకరావుపేట వైసిపి కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి గూటూరు శ్రీనుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అందరివాడు అయినటువంటి తమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆయన అభిమానులు తెలిపారు. అనంతరం ఆయన పుట్టిన రోజు పురస్కరించుకొని వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా పాయకరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,పాలు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ,వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి,ధనిశెట్టి బాబురావు,ఇసరపు తాతారావు, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దోమాడ సుందర్రావు, తోట జమీల్,గదుల లోవా రాజు,కేశనకుర్తి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు కోసం 12న భారీ మానవహారం జయప్రదం చేయండి

అచ్యుతాపురం ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్:అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డును వెంటనే వేయాలని, భారీ వాహనాలు నిలుపుదల చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతూ ఈనెల 12న జరిగే భారీ మానవహారంలో ప్రజలందరూ పాల్గొనాలని రోడ్డు పునర్నిర్మాణ పోరాట కమిటీ కన్వీనర్ కాంట్రేగుల రామ సదాశివరావు పిలుపునిచ్చారు. ఈరోజు తిమ్మరాజుపేట హరిపాలెం కొండకర్ల చోడపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో రోడ్డు బాధితులుగా ఉన్న ఈ ప్రాంత ప్రజల అందరితో ఫిబ్రవరి 12 సోమవారం నాడు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నాగులపల్లి నుంచి అచ్చుతాపురం వరకు ప్రజల అందరితో భారీ మానవహారం నిర్వహిస్తున్నట్లు ఈ మానవహారంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మునగపాక, అచ్చుతాపురం మండలాల్లో అనేక గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, ప్రతి గ్రామం నుంచి ఈ మానవహారానికి భారీగా ప్రజలు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ రోడ్డు గోతుల్లో పడి అనేకమంది మృత్యువాత పడ్డారని, క్షతగాత్రులవుతున్నారని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణం పూర్తి చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆయన వాపోయారు. అందుకే రోడ్డు పున:నిర్మాణ పోరాట కమిటీ నేతృత్వంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతంగా తీసుకుపోవటం కోసం ఈ మానవహారం నిర్వహిస్తున్నట్లు, అప్పటికి



ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయకపోతే ప్రజలందరి సహకారంతో నిరవధిక రోడ్డు దిగ్బంధనం, బందుకు కూడా వెనకాడ బొమ్మని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఎం నాయకులు కర్రీ అప్పారావు ఎస్ కన్ను%శీ%నాయుడు బుద్ధ రంగారావు, కే వెంకటరమేష్ సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు డి శ్రీను కె ప్రసాద్ డి ఉమా పి నూక రత్నం పి సత్యవతి ఎం లక్ష్మి కే మంగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## అన్ని హంగులతో విద్యార్థులకు అండగా డైట్..

## - చైర్మన్ దాడి రత్నాకర్.

## హెూరెత్తించిన వైబ్రంట్ డైట్ 2కె24.



అనకాపల్లి, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అన్ని హంగులతో విద్యార్థులకు అండగా డైట్ కళాశాల నిలుస్తుందని డైట్ కళాశాల ఛైర్మెన్ దాడి రత్నాకర్ అన్నారు. కళాశాలలో శనివారం నిర్వహించిన వైబ్రంట్ డైట్ 2కె24 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్ళుగా డైట్ కాళాశాలలో ఎందరో విద్యార్థులు విద్యను అభ్యసించి రాష్ట్ర, దేశ, విదేశాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అన్నారు. డైట్ ఆవరణలో త్వరలో పది వేల చదరపు అడుగులలో సెంట్రల్ లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ నిర్మించబోతున్నామని అన్నారు. ప్రతి ఏడాది జాబ్ మేళా నిర్వహించామని, ఈ ఏడాది కాలేజ్ కు గర్వకారణమైన అటానమస్ ప్రకటించిన సందర్భంగా మార్చి 8 న ఉమెన్స్ డే సందర్భంగా పెద్ద ఎత్తున ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జే సీ ఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, ఐఐటి తిరుపతి ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డైట్ కళాశాల మంచి ప్లాట్ ఫారం అని, ఎల్లలు లేని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి కోసం నిరంతరం కష్టపడాలి అని అన్నారు. అనంతరం కళాశాలలో చదువుకొని పలు రంగాల్లో ప్లేస్మెంట్ సాధించిన



విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా చిరు సత్కార కార్యక్రమం నిర్వహించారు. అలాగే గత నెలరోజుల నుంచి నిర్వహిస్తున్న క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సింగర్ చాగంటి సాహితీ, రాక్ బ్యాండ్ ఆర్కెస్ట్రా ప్రతేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అర్.వైకుంటరావు, హెచఓడీలు సుజాత, పూర్ణ ప్రియా, వెంకటేశ్వరరావు, గోపాలమ్మ, రామ్ కుమార్, దేవీప్రసాద్, పవిత్ర, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలనకు చరమగీతం పాడాలి..

# మళ్లీ చంద్రబాబు రావాలి

### రాష్ట్ర మాజీ మంత్రి మణి కుమారి.



జి మాడుగుల ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్ .రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పరిపాలన వలన అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి మనికుమారి అన్నారు.శనివారం నాడు మాజీ మంత్రి మణి కుమారి ఆధ్వర్యంలో సీనియర్ నేతలుతో అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం లోని వంజరి పంచాయతీ కృష్ణా పురం, గెమ్మెలి పంచాయతీ కేంద్రంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మణి కుమారి, ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టుగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ రాబోయేది మన ప్రభుత్వమే మీ కష్టాలు తీరుతాయని జగనాసుర పాలనను సాగనంపేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో మారుమూల గ్రామాలకు సిసి ర్యాంపులు మంచినీటి సౌకర్యం నిరుద్యోగ భృతి చంద్రన్న పెళ్ళికానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఉండేవని. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పథకాలకు పంగనామం పెట్టి బటన్ నొక్కుతూ గ్రామాలను, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలపై ఏ ప్రజా ప్రతినిధి కూడా నోరు మెదపకుండా రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారారని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీ పథకాలకు షూరిటీ ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో చదువుకున్న యువతీ యువకులకు ఎలాంటి ఉద్యోగాలు తీయకపోవడంతో వేరే రాష్ట్రాలకు పోయి కూలి పనులు చేసుకుంటున్నారని, కొంతమంది తల్లిదండ్రులుకి భారంగా ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన 6,100 ఉపాధ్యాయుల పోస్టులకు రాష్ట్ర మొత్తం మీద ఐదు లక్షల మంది ఎదురుచూస్తూ మోసపోయారని,రాష్ట్రంలో మెగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులందరూ దగా డీఎస్సీ అని రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని ,ఇది దుర్మార్గమని అన్నారు. గిరిజన ప్రాంతంలో జీఓ నెంబర్3 ని రద్దు చేయడం వల్ల ఎంతోమంది గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని. దీనిపై మన గిరిజన ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందులో భాగంగా కృష్ణా పురం వైసీపీ వార్డు మెంబర్ తమర్భ రమేష్ తో పాటు మరికొందరు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పి చైర్మన్ వంజంగి కాంతమ్మ,పాడేరు మాజీ ఎంపిపి బొర్రా విజయ రాణి తదితరులు పాల్గొన్నారు

## సైకో పాలనకు చరమగీతం పాడాలి..

# మళ్లీ చంద్రబాబు రావాలి..



పాడేరు :ఫిబ్రవరి 10: మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పరిపాలన వలన అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఉమ్మడి విశాఖ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు.శనివారం నాడు మాజీ మంత్రి మణి కుమారి ఆధ్వర్యంలో సీనియర్ నేతలుతో అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం లోని వంజరి పంచాయతీ కృష్ణా పురం, గెమ్మెలి పంచాయతీ కేంద్రంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మణి కుమారి, ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టుగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ రాబోయేది మన ప్రభుత్వమే మీ కష్టాలు తీరుతాయని జగనాసుర పాలనను సాగనంపేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో మారుమూల గ్రామాలకు సిసి ర్యాంపులు మంచినీటి సౌకర్యం నిరుద్యోగ భృతి చంద్రన్న పెళ్ళికానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఉండేవని. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పథకాలకు పంగనామం పెట్టి బటన్ నొక్కుతూ గ్రామాలను, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలపై ఏ ప్రజా ప్రతినిధి కూడా నోరు మెదపకుండా రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారారని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీ పథకాలకు షూరిటీ ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో చదువుకున్న యువతీ యువకులకు ఎలాంటి ఉద్యోగాలు తీయకపోవడంతో వేరే రాష్ట్రాలకు పోయి కూలి పనులు చేసుకుంటున్నారని, కొంతమంది తల్లిదండ్రులుకి భారంగా ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన 6,100 ఉపాధ్యాయుల పోస్టులకు రాష్ట్ర మొత్తం మీద ఐదు లక్షల మంది ఎదురుచూస్తూ మోసపోయారని. రాష్ట్రంలో మెగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులందరూ దగా డీఎస్సీ అని రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని ,ఇది దుర్మార్గమని అన్నారు. గిరిజన ప్రాంతంలో జీఓ నెంబర్3 ని రద్దు చేయడం వల్ల ఎంతోమంది గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని. దీనిపై మన గిరిజన ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందులో భాగంగా కృష్ణా పురం వైసీపీ వార్డు మెంబర్ తమర్భ రమేష్ తో పాటు మరికొందరు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పి చైర్మన్ వంజంగి కాంతమ్మ,పాడేరు మాజీ ఎంపిపి బొర్రా విజయ రాణి, పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర ,టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు,జి.మాడుగుల మండలం మాజీ అధ్యక్షులు మత్స్యరాస మత్యరాజు, జి మాడుగుల మండల టిడిపి అధికార ప్రతినిధి దళాయి ఈశ్వరరావు, వంజరి మాజీ సర్పంచ్ టి.కనకాలమ్మ,సీనియర్ నాయకులు గంతన్న దొర, వంజరి రామ్మూర్తి నాయుడు, మాజీ వైస్ సర్పంచ్ రామ చంద్ర నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఊర్మిల భర్త కొర్ర రాజబాబు,గెమ్మెలి మాజీ సర్పంచ్ గెమ్మెలి అప్పల నాయుడు,యూత్ లీడర్ లువ్వాబు బాబురావు,ఉల్లి నాగేశ్వరరావు, గెమ్మెలి కృష్ణ మూర్తి నాయుడు, సేవా మిత్ర జె. మోహన్ రావు, గొంది.సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ సరస్వతి,వార్డు మెంబర్ మత్స్యమ్మ, జనసేన నాయకులు కిముడు కృష్ణమూర్తి, గెమ్మెలి గోపాల్ నాయుడు, పంచాయతీల తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ప్రతీ సెంటు భూమి కి పరిహారం

# ప్రతీ నిర్వాశితుడుకు ప్యాకేజీ ఇవ్వాలి

నక్కపల్లి, ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్: వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ పేరుతో సేకరిస్తున్న ప్రతీ సెంటు భూమికి పరిహారం,ప్రతీ నిర్వాశితుడుకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పదిహేను లక్షలు ప్యాకేజీ చెల్లించాలని, ఇల్లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని నిర్వా శితులు, నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా ఇక్కడ ఇళ్లు కోల్పో తున్నవారికీ అనువైన ప్రదేశంలో ఇల్లు స్థలాలు ఇవ్వాలని కోరారు.మత్స్యకారులు ఉపాధి కొరకు ఫిషింగ్ జెట్టి నిర్మించాలని కోరారు.సాగు భూములకు పూర్తి స్థాయిలో పరిహారంచెల్లించాలని కోరారు.ఈ సమస్యలు అన్నీ పరిష్కారం అయిన అనంతరం మాత్రమే ప్రభుత్వం పరిశ్రమలు నెలకొల్పడానికి పూనుకోవాలని కోరారు. అప్పట వరకు ఏ విధమైన నిర్మాణాలు చేపట్టవద్దని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, బుచ్చిరాజుపేట, అమలాపురం గ్రామ సర్పంచ్ లు కాళ్ళ శ్రీనివాసరావు, పెదపూడి శంకర్రావు, రాజయ్యపేట ఉప సర్పంచ్ కొండలరావు,రాజయ్యపెట మాజీ ఉప సర్పంచ్ సిరిపిల్లి అప్పల రాజు,జాతీయ మత్స్యకార నాయకులు పిక్కి కోదండరావు,పిక్కి గంగ రాజు, వాసుపల్లి శివ,ఎం.పిటిసి పి.సత్తియ్య,నాయకులు ఎం .రాజేష్,బి. గోవిందరావు, వి.బుజ్జి, ఎం.రాంబాబు,ఆర్. గోవిందరావు,కె. తాతాజీ తదితరులు పాల్గొన్నారులి

17 సూర్య
శ్రీకాకుళం

## పదవతరగతి మెరిట్ విద్యార్థులకు ఇస్రో శాస్త్రవేత్త గోవిందరావు వితరణ



కొత్తూరు, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్: ఉన్నత పాఠశాల లో చదువుతూ పదవతరగతి పరీక్షలలో వరుసగా మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 5000, ద్వితీయ స్థానంకు 4000, తృతీయ స్థానం పొందిన విద్యార్ధికి 3000 వేల రూపాయలు నగదు ప్రకటించారని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యులు వై గోవిం దరావు తెలియ జేశారు. ఈ మండల పరిధి లో గల బమ్మిడి గ్రామానికి చెందిన ఇస్రో శాస్త్రవేత్త ఎన్ని గోవిందరావు కొత్తూరు ఉన్నత పాఠశాలలో చదువుకొన్నారు. పాఠశాల వార్షికోత్సవం సందర్బంగా విద్యార్థులను ప్రోత్సహించిందుకు ఇస్రో శాస్త్ర వేత్త ను పాఠశాల సిబ్బంది తో సహా గ్రామస్తులు అభిందించారు.

## అధికార్లూ నాదీనస్థితిపై ఒకసారి దృష్టి సారించండి

### జగనన్నా నాకు ఒకసారి బటన్ నొక్కవా!



కొత్తూరు, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: జగనన్నా నా అభివృద్ధికి ఒకసారి బటన్ నొక్కవా అంటూ మండలం లోని బమ్మిడి హెల్త్ సబ్ సెంటర్ ముఖ్య మంత్రికి వేడుకొంటుంది. అధికార్లు నా దీనస్థితి పై ఒకసారి దృష్టి సారించండని సిద్దిలావస్థకు చేరుకొన్న హెల్త్ సబ్ సెంటర్ అధికార్లకు విజ్ఞప్తి చేసింది. నా మొర పలుసార్లు అధికార్లు కు చెప్పుకొన్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. నా హెల్త్ సెంటర్ ద్వారా బమ్మిడి, కుంటిభద్ర, వెంకటాపురం గ్రామాల ప్రజలకు నా ద్వారా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు వైద్యసేవలు అందిస్తున్నారు. నా చుట్టూ కాలనీ వాసుల మురుగు నీరు నా వైపు విడిచి పెడుతున్నారు. మురుగు నీరు వెళ్లేందుకు మార్గం లేక నాచుట్టూ దుర్గంధం వెదజల్లుతోంది. అందువల్ల నాచుట్టూ దోమల తో కంపు కొడుతోంది. దీనివలన నా భవనానికి తాళం వేశా రు. వైద్య ఆరోగ్య సిబ్బంది చెట్ల క్రింద, పరాయి పంచన ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మురుగు నీరు తరలించే మార్గం చూసి నాకు మరామత్తులు చేపట్టి ప్రజలకు ఉపయోగ పడేటట్లు చర్యలు తీసుకొంటారని ప్రార్ధిస్తున్నాను.

## శంకర్ పై మారణాయుధాలతో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం మృదు స్వభావి స్నేహశీలి మరియు అజాతశత్రువు ఎచ్చెర్ల వైస్ ఎంపీపీ ప్రతినిధి జరుగుల్ల శంకర పై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ పోలినాటి వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగు మన్మధరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. శంకర్ కుటుంబ సభ్యులకు యావన్మంది పోలినాటి వెలమ కులస్తులకు తీవ్రమైన మనోవేదనకు మరియు మనస్థాపానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్ అనే సింహాన్ని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేని కొంతమంది అల్లులు, నీచులు,దుర్మార్గులు కుట్రపూరితముగా మారణాయుధాలతో దాడి చేయడాన్ని పిరికిపంద చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పోలినాటి వెలమ కుటుంబ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే శ్రీకాకుళం జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి ఈ దుశ్చర్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు.

## సబ్ స్టేషన్లో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదలపై సహకరించండి

పోలాకి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: మబగాం సబ్ స్టేషన్ లో కొత్తగా అడిషనల్ పి.టి.ఆర్ పెట్టుటకు వర్క్ జరుగుచున్న సందర్భంగా 12.2.2024 సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పరిసర గ్రామ ప్రాంత ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకర్రావు విలేఖరులకు తెలిపారు. ఈ క్రింది గ్రామాలు మబగాం, పూడివానిపేట, వనిత మండలం, ఖాన్ సాహెబ్ పేట, మబగాం కాలనీ, గజపతినగరం, కత్తిరి వానిపేట, జనవానిపేట , జొన్నాం, దుబాకవానిపేట, మల్ల పేట, కొల్లివలస, తలసముద్రం, దీర్ఘాసి, ఈదులవలస, ముప్పిడి, రాళ్లపాడు, తోటాడ, గొల్లలవలస, ఎస్ఎల్ పురం, కొండలక్కివలస పరిధిలో గల వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా నిలుపుదల కు అందరూ సహకరించాలని కోరారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

### సారకోట మండలం టీడీపీ అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ



సారవకోట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబునా యుదు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు క్లస్టర్ 6 ఇంచార్జ్ కత్తి'రి వెంకటరమణ అన్నారు. నరసన్నపేటటీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు సారవకోట మండలం వెంకటాపురం కష్టాలు పరిధిలో కిన్నెరవాడ గ్రామంలో బాబు షూటి భవిష్యత్తు గ్యారంటీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచకపాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. గాడి తప్పిని రాష్ట్రాభివృద్ధిని సరైన బాటలో పాటు సూపర్ సిక్స్ క్స్ పథకాలు నడిపించాలంటే చంద్రబాబునాయుడును సీఎంగా టీడీపీ -జనసేన ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తర్ర లచ్చుము, మట్ట గోవిందరావు, కురమాన లక్ష్మణరావు, చల్ల జనార్ధన తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో వరహాలక్ష్మీ నరసింహ స్వామి పూజ

### మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి సందర్శన



శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: కుప్పిలి సింహాచలమూర్తి రేణుక ఆధ్వర్యంలో శనివారం ఇలవేల్పు అయినా వరహా లక్ష్మీనరసింహస్వామి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 10సంవత్సరాల21మంది బాలురు లను బాలలును బాల దాసులుగా పసుపు వస్త్రాలు, పూలతో అలంకరించి వరహా లక్ష్మీనరసింహ చిత్రపటాలను అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పానకం, వడపప్పు, తీర్థ ప్రసాదాలుగా నైవేద్యం పెట్టి భక్తిశ్రద్ధలతో లక్ష్మీ నరసింహ స్వామిని కొలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి పూజలో పాల్గొని, దర్శనం చేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీ నరసింహ స్వామిని పూజించటం మనందరికీ సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయని ఆమె అన్నారు. ఈ పూజలో రమేష్, అనురాధ, భాగ్గామ్ బాబ్జి ప్రసాద్ పాల్గొన్నారు.

## చిట్టివలస శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో విగ్రహాలు ప్రతిష్ట

భీమునిపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: చిట్టివలస ,చిల్లపేట, జీరుపేట గ్రామాల గ్రామదేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో వినాయక, సుబ్రహ్మణ్యం స్వామి,అయ్యప్పస్వామి, ఆంజనేయ స్వామి లతో పాటు వివిధ రూపాల్లో అమ్మవారి విగ్రహాలు ప్రతిష్ఠించి గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేసిరి. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు సూర్య పురుషోత్తం, .నరసింగరావు, నరసింహులు. రాము. అదెమ్మ. సూర్యనారాయణ మూర్తి, హరికిరణ్. రామసూరి రెడ్డి. పరదేశిజి అన్ని గ్రామాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జగన్ అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే 'శంఖారావం'

### -మాజీ శాసన సభ్యులు,ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి
### - నియోజకవర్గ పరిశీలకులు చిన్నం నాయుడు



నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుంది. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారు. శంఖారావం ద్వారా బాబు హామీ- భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ గారు పర్యటించారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారు. వైఎస్సార్‌సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌తో అడ్డంకులు ఎదురయ్యాయి. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుంది ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్‌తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన బి.సి సంఘ నేతలు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మనజీర్ జిలానీ సమూన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపిన ఉత్తరాంధ్ర గౌరవ అధ్యక్షులు శ్రీ కొమ్ము రమణమూర్తి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పైడి చంద్రరావు, జిల్లా నాయకులు తోనాంగి వెంకన్న యాదవ్,రత్నాల మురళి కృష,మైలపల్లి నరసింహామూర్తి, వైశ్య రాజు శ్రీనివాసరాజు, ఇప్పిలి మధుసుధనరావు, పాపారావు, దండుగుల పార్థసారధి, పంద్రంకి రమేష్ తదితరులు కలిశారు,.. ఈ నేపథ్యంలో బిసి సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు చందు జిల్లా కలెక్టర్ కి జిల్లాలో పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### -జిల్లా వ్యాప్తంగా ఏఐవైఎఫ్ నాయకులు అక్రమ అరెస్టులు



నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: అరెస్టులను ఖండించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చలో సీఎం కార్యాలయం ముట్టడి ని ప్రకటించిన సందర్భంగా శనివారం ఏఐవైఎఫ్ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గోరు వాసు, జిల్లా సహాయ కార్యదర్శి అరుగుల రాము, జలుమూరు మండల ఏఐవైఎఫ్ నాయకులు శ్యామ్, కర్ణ వీరుడు, నరసన్నపేట మండల నాయకులు అరవింద్, సాంబశివరాజు , కంచిలి మండలం నాయకులు లోకనాథం, ఆముదలవలస మండల నాయకులు వెంకటేష్ తదితరులను అరెస్టు చేశారు. కొందరిని గృహనిర్బంధం లో ఉంచగా , కొందరిని పోలీస్ స్టేషన్ లో ఉంచారు.

## పదోన్నతులు కల్పిస్తున్న జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో సహాయకులుగా అ పాఠశాలలో పనిచేస్తున్న ఇరువురు రికార్డ్ సహాయకులును జూనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పిస్తూ ఈ దిగువ తెలపిన విధంగా ఉత్తర్వులను సంబంధిత ఉద్యోగులకు అందచేయడమైనది. వై. గణపతి రావు, రికార్డ్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీకూర్మా%శీ%, గార మండలంను జూనియర్ సహాయకులుగా పదోన్నతిపై జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళం. కె. మురళీకృష్ణ పట్నాయక్, రికార్డ్ సహాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెట్టవలస, ఎచ్చెర్ల మండలంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోలపి, పొందూరు. ఈ కార్యక్రమంలో పై పదోన్నతి పొందిన ఉద్యోగులనుద్దేశించి గౌరవ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ మాట్లాడుతూ నిబద్ధతతో మీ యొక్క ఉద్యోగ నిర్వహణ ప్రభుత్వ నిబంధనలకు లోబడి చేస్తూ మీరు పనిచేస్తున్న సంస్థకు, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యానికి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తారని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి. వెంకటేశ్వర రావు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. వెంకట్రామన్, సి సెక్షన్ సిబ్బంది,పదోన్నతి పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



## 20 మద్యం బాటిళ్లు సీజ్



విజయనగరం రూరల్, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: విజయనగరం మండలం కొండ కరకాం గ్రామ పరిసర ప్రాంతాల్లో మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని శనివారం అరెస్ట్ చేశారు. విజయనగరం రూరల్ ఎస్.ఐ.వాస్ దేవ్ కు వచ్చిన సమాచారం మేరకు మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని వారి వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లు ను సీజ్ చేశారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం

భీమునిపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: జీవీఎంసీ పరిధి చిట్టివలసలోని 14 గ్రామాల ఇలవేల్పు శ్రీ శ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ పరంగా అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రంగూరు సీతారాం దొర అన్న సమరాదనను ప్రారంభించా రు సుమారు 5,000 వేల మంది భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు చిల్ల భాస్కర్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణ, చిల్ల అప్పల సూరి రెడ్డి, బింగి హరికిరణ్ రెడ్డి, శివారెడ్డి తదితరులు సేవలందించారు. చిట్టివలసలోని 14 గ్రామాల ప్రజలు అమ్మవారికి పసుపు కుంకాలు సమర్పించారు.

## మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి పాల్పడిన వాళ్లపై కఠినపరమైన చర్యలు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవధికార సంస్థ శ్రీకాకుళం జునైద్ అహ్మద్ మౌలానా సూచన పై కార్యదర్శి జిల్లా న్యాయ సేవధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఆఫీసు మరియు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వారు సౌజన్యంతో వెట్టి చాకిరి మరియు మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు న్యాయ సేవా సదన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్జిగారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మరియు వెట్టి చాకిరి పాల్పడిన వాళ్లపై కఠినపరమైన చర్యలు తీసుకోబడతాయని కావున ఈ ఆమానుషమైన చర్యలు ఎవరు చేయరాదని కోరారు ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి.రమణ తదితరులు రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## ఘనంగా కేథరిన్ పబ్లిక్ స్కూల్ 40 వ వార్షికోత్సవం



భీమునిపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: జీవీఎంసీ పరిధి చిట్టివలస ఫుడ్బాల్ గ్రౌండ్ లో కేథరిన్ పబ్లిక్ స్కూల్ 40వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కేథరిన్ విద్యాసంస్థల అధినేత ఆలివర్ రాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భీమిలిలో కార్పొరేట్ కళాశాలలు ఉన్నప్పటికీ కేథరిన్ విద్యాసంస్థలు. ఉన్నత విద్యను అభ్యసించి లో ప్రతిభ చాటుతుందన్నారు. విద్య సంస్థల వ్యస్థాపకులు రతన్ రాజ్ వేసిన మొక్క ఈ రోజు మహా వృక్షంగా మారిందన్నారు. అంతటికి కారణం ఆలివర్ రాయి ప్రతిభ కారణం. ఎ.పి. పబ్లిక్ సర్వీస్ కమీషనర్ సోనివుడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఆలివర్ రాయ్ తో అనుబంధం ఉందన్నారు. విద్యార్థులు ఏది నచ్చితే ఆ రంగంలోనే ప్రతిభ చూపాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఇంఫ్రమేషన్ కమిషనర్ శామ్యూల్ సనాతన, ఆర్. డి. రత్న రాజు, సుష్మ ఆలివర్ రాయ్, గంటా నూకరాజు, అక్రమాని రామునాయుడు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పిల్లలు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి.. తల్లిదండ్రులు తన పిల్లలతో చేసినడాన్స్ అందర్నీ ఆకట్టుకొంది . ఈ సందర్బంగా కేథరిన్ స్కూల్ ద్వారా జాతియస్థాయి ,రాష్ట్రాల్లో గెలుపొందిన విద్యార్థులను సంస్థ అధినేత ఆలీవర్ రాయ్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా సత్కరించారు.

## నీ వేదిక పైకి వస్తా.. చర్చకు సిద్ధమా?



వజ్రపు కొత్తూరు, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: శనివారం నాడు ఈ మండలం లోని పల్లూరి పంచాయతీలో పల్లూరి సచివాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆ పంచాయతీ సర్పంచ్ మామిడి భాస్కర్ పలాస నియోజకవర్గ రాష్ట్ర మత్స్యశాఖ పారిపరిశ్రమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ సిదిరి అప్పలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అభివృద్ధిపై నేను చర్చికి సిద్ధమని రమ్మంటే అక్కడికైనా వస్తాను లేదంటే రేపు నా నియోజకవర్గంలోకి వస్తున్నావు కాబట్టి నీ వేదిక మీద రమ్మన్నా నేను వస్తాను, ఈ రాష్ట్ర అభివృద్ధికి మా రాష్ట్ర ప్రభుత్వము మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంత అభివృద్ధి చేశారు నేను చర్చిలకు సిద్ధంగా ఉన్నానని అన్నారు అంతేకాకుండా గతంలోని చంద్రబాబు నాయుడు పాలనలో కనీసము రైతులు కానీ డ్వాక్రా మహిళలకు కానీ ఎంత వరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు చెప్పండని శవాలు ఇస్రారు. మా ప్రభుత్వంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం మేము నిలబెట్టుకున్నామని అన్నారు లోకేష్ నీవు ఈ నియోజకవర్గంలో వస్తున్నావు కదా మా నియోజకవర్గంలోని కిడ్నీ ఆసుపత్రి పరిశీలించు అంతేకాకుండా మంచినీటి సప్లైని నీవు పరిశీలించు నీకు చూపిస్తా ఇంకా ఏమేం కావాలో మా అభివృద్ధి నీకు చూపిస్తానని అని అన్నారు ప్రజలు ఇక మీకు నమ్మే పరిస్థితులు లేరు నమ్మడానికి ఆస్కారం కూడా లేదు మేము చేసి చూపించినటువంటి ఆ అభివృద్ధి మాకు చాలు రాబోయే లో ఎన్నికల్లో మేము గెల్స్ తీరుస్తామని ఈ సందర్భంగా ఆయన సవాల్ ఇస్రారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రావణి శ్రీనివాసు, మధుబాబు పుక్కల గుర్రయ్యానాయుడు ఎంపీపీ ఉప్పరపల్లి నేలవేణి ఉదయ్ కుమార్ గూడ ఈశ్వరరావు, ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైఎస్సార్ సీపీని వీడి సుమారు 400

# కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



**బొబ్బిలి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం అలజంగి గ్రామంలో బొబ్బిలి: ఫిబ్రవరి 10(మేజర్ న్యూస్): బొబ్బిలి మండలం అలజంగి గ్రామానికి సంబంధించి వైఎస్సార్ సీపీ ని వీడి సుమారు 400 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో శనివారం చేరాయని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు బేబీ నాయనా మాట్లాడుతూ మండలంలోని అలజంగి,వెలగవలస గ్రామాల తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మహిళా మణులు అందరితో కలసి భారీ న సందోహంతో బొబ్బిలి కోటలోకి వచ్చి బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో ప్రస్తుత అధికార పార్టీ వైస్సార్సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పార్టీ లో చేరిన వారిలో రేజేటి.భద్రమ్మ (ప్రస్తుత వైసిపి సర్పంచ్), రేజేటి.బుజ్జి, బడి.వెంకటరావు (వార్డు మెంబర్), రెడ్డి.కృష్ణమూర్తి నాయుడు (వార్డు మెంబర్), కోట.సీతామహాలక్ష్మి (వార్డు మెంబర్), చింతాడ.మేరి (వార్డు మెంబర్),భోగి.దాసు, పూడి.జగన్నాథం, వెలగల.తిరుపతి నాయుడు, (వెలగవలస),వెలగల.రామారావు, (వెలగవలస)లి కీర్తి.బంగారి నాయుడు (వెలగవలస)లి పెంకి.కృష్ణమూర్తి(వెలగవలస) తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి.సత్యనారాయణ ,మండల పరిధిలో గల తెలుగుదేశం పార్టీ ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బాడంగిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



**బాడంగి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** బాడంగి గ్రామంలో బాడంగి ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు టిడిపి పార్టీ నాయకులు గుణుపూరు శ్రీనివాసరావు, అంబటి గణపతి ఆధ్వర్యంలో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంను నిర్వహించారు ఈ సందర్భంగా వారు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు బొబ్బిలి టిడిపి పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు లు నిర్ణయం మేరకు బాడంగి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంను 100శాతం రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని వారు అన్నారు గ్రామంలో గల కుటుంబాలు వారందరిని కలిసి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలు తో పేద ప్రజలకు యువతకు న్యాయం ఏవిధంగా జరుగుతుందోనని ప్రజలకు వివరించినట్లు వారు తెలిపారు ప్రతి గడపగడపకు వెళ్లి గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మైనార్టీఎస్సీ ఎస్టీలకు బీసీలకు అన్ని కులాలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను సబ్సిడీ రూపంలో ప్రజలకు అందించి పేద ప్రజల యొక్క జీవన ప్రమాణాల మెరుగుపడే విధంగా అన్ని సంక్షేమ పథకాలు నేరుగా వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యేవని వారు ప్రజలకు వివరించినట్లు వారు తెలిపారు వైకాపా ప్రభుత్వంలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు అని కావున వచ్చే ఎన్నికల్లో మీరంతా టిడిపి పార్టీని గెలిపిస్తే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు అర్హులైన కుటుంబాల వారందరికీ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వస్తే ప్రతి కుటుంబానికిసంక్షేమ ప థకాలు అందుతాయని పేద ప్రజల బ్రతుకు లకుబాబు షూరిటీ యువత భవిష్యత్తుకు చంద్రబాబే గ్యారెంటీ అ ని చంద్రబా బు నాయుడు పేద ప్రజలందరికీ భరోసా ఇచ్చినట్లు వారు ఇంటింటికి వెళ్లి వివరించినట్లు వారు తెలిపారు.

## అసమ్మతిని బుజ్జగించి అందరిని ఏకం చేయడంలో

# ముందడుగు వేస్తున్న ఎమ్మెల్యే కడుబండి



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గం లో ఎమ్మెల్యే కడుబండి పై అలక బూని అసమ్మతి జెండాను ఎగుర వేసిన వైసీపీ నేతలను బుజ్జగించి తన వైపుకు తిప్పుకోవడం లో ఎమ్మెల్యే కడుబండి సక్సస్ అయ్యారనే చెప్పాలి నాకు ఎమ్మెల్యే టికెట్ కావాలని కోరుతూ ఎమ్మెల్సీ రఘు రాజు వర్గం లో చేరి హల్చల్ చేసిన వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు ని బుజ్జగించి సీఎం జగన్ వద్దకు తీసుకు వెళ్లడం ద్వారా నియోజక వర్గం లోని మిగిలిన అసమ్మతి నేతలకు ఒక గట్టి హెచ్చరిక ఎమ్మెల్యే చేసినట్లే కడుబండి ని గెలుపించుకు రండి అని సీఎం చెప్పారు అంటే మిగిలిన అందరు కలిసి కట్టుగా పని చేయాలనీ నేరుగా సీఎం చెప్పినట్లే అవుతుంది దీనితో మిగిలిన నేతలు కూడా ఒక్కొక్కరిగా ఎమ్మెల్యే చెంతకు ఒకరికి తెలియకుండా ఒకరు వెళ్లి తమ కోపానికి కారణాలు చెప్పి సర్ది చెప్పుకున్నారని సమాచారం ఇక్కడ వైసీపీ నాయకులూ ఒకటి గుర్తు పెట్టుకోవాలి ఎమ్మెల్యే కడుబండి కొత్త కాబట్టి ఎవరు ఏమిటో తెలియక కొందరి కి ప్రాధాన్యత ఇచ్చి ఉండవచ్చు అయితే ఎమ్మెల్యే కాక ముందు నుంచి మంచి వ్యక్తి గానే కడుబండికి గుర్తింపు వుంది ఎమ్మెల్యే అయ్యాక కూడా ఎక్కడా ఎవరిని భాద పెట్టినట్లు గాని అవినీతికి పాల్పడినట్లు గా ఎవరి నోటా వినబడలేదు మధ్యలో కొందరు ఎమ్మెల్యే కి తెలియకుండా చేసిన కొన్ని పనులు ద్వారా ఎమ్మెల్యే పై దుష్ప్రచారము జరిగింది అని తప్పుడు పనులు చేసే వారిని ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి బయటకు పంపేశారని వైసీపీ నాయకులూ చెబుతున్నారు ఏది ఏమైనా ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ వస్తున్నారు కనుక మంత్రి బొత్స ద్రుష్టి ఈ నియోజక వర్గ గెలుపు పై ఉంటుంది కనుక ఎమ్మెల్యే టికెట్ కడు బండికే అని తెలిసింది కనుక ఇంక అసమ్మతి గళం వినిపించదు అని రాజకీయా విశ్లేషకులు అంటున్నారు అసమ్మతి గళం ఎత్తిన వారు ఇప్పటికే ఎమ్మెల్యే గూటికి చేరిపోయారు ఎమ్మెల్సీ రఘురాజు ఏవిదంగా స్పందిస్తారో చూడాలి మిగిలిన అన్ని మండలాల నాయకులూ ఎమ్మెల్యే తో టచ్ లో వున్నారు.

## విజయనగరం జిల్లాలో

# ప్రవేశించనున్న పివిఆర్ పాదయాత్ర



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** తెల్లగా కులస్తులను బీసీలుగా గుర్తించి, అన్ని రంగాల్లోనూ తెల్లగా కులస్తులకు సముచితమైన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ తెలగ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు పివిఆర్ పాదయాత్ర ఆదివారం విజయనగరం జిల్లా కందివలస గడ్డకు చేరుకోనుంది. పివిఆర్ చేపడుతున్న పాదయాత్రకు జిల్లా నలుమూలల నుంచి తెల్లగా కులస్తులు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్రకు చెందిన తెలగా కులస్తులు ఉపాధి లేక ఇతర ప్రాంతాల్లో బతుకుతెరువు కోసం వలస బాట పడుతున్నారు అని, రాష్ట్ర జనాభాలో అధిక శాతం మంది తేలగా కులస్తులు ఉన్నప్పటికీ రాజకీయంగా తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం సాచినీయమని భావించి తెల్లగా కులస్తులను బీసీల్లో చేర్చాలని పివిఆర్ చేపడుతున్న పాదయాత్ర ప్రాధాన్యం సంతరించుకుంది.

## యోగానంద నాయుడును

# సన్మానిస్తున్న బేబీ నాయనా



**బొబ్బిలి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలో జరిగిన పెరేడ్ లో గోల్డ్ మెడలు సాధించిన కన్నూరు రేణీత్ శ్రీవత్స యోగానంద నాయుడు ను శనివారం బొబ్బిలి కోట లో బేబీ నాయనా ప్రశంసించారు .ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యోగానంద నాయుడు వలన బొబ్బిలి పేరును నలుమూలల ఘన కీర్తి చాటినందుకు ఘనంగానంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు, మరియు తల్లి తండ్రులు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అల్లాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య విజయనగరం

## రుషింగి వద్ద బస్సు ఆటో

# ఢీ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



**వంగర, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని రషింగి చినరాజుల గుమ్మడ మద్య బస్సు ఆటో ఎదురెదురుగా ఢీ కొన్న ఘోర రోడ్డు ప్రమాదం లో రాజాం హాస్పటల్లో ఒక వ్యక్తి మృతి చెందారు.శివ్వాం గ్రామానికి చెందిన కలమట రథాలు 63 మరణించారు. గత సోమవారం నాడు సాయంకాలం ఋషింగి,చిన రాజుల గుమ్మడ గ్రామాల మద్య బస్సు,ఆటో ఘోరంగా ఢీ కొని ఘోరరోడ్డు ప్రమాదం జరిగిన విషయం విదితమే.ఈ రోడ్డు ప్రమాదంలో ఆటోలోఉన్నటువంటి 18 మంది కూలి పనులకు కోసం రాజుల గుమ్మడ వెళ్లి,పనులు ముగించుకుని తిరిగి శివ్వాం కు ఆటో మీదుగా 18 మంది తో ఇళ్లకు వస్తున్నప్పుడు రుషింగి, చినరాజుల గుమ్మడ వద్ద రోడ్డు మీదనే ఈ ఘోర ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. కలమట రథాలు తో సహా మరో 15 మందికి తీవ్ర గాయాలు పాలై హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు.చికిత్స పొందుతూ రథాలు రాజాం హాస్పటల్లో నే కన్నుమూశారు. ఈ రథాలకు బార్య, ఇరువురు పిల్లలున్నారు.ఈ ఇరువురు పిల్లలు ఇంటర్ చదువుతున్నారు. కేసునమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ జనార్ధన రావు తెలిపారు.

# అదృశ్యమైన పొన్నాడ పోలీసులకు ఫిర్యాదు



వంగర, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: వంగర మండలంలో తలగాం గ్రామానికి చెందిన వృద్ధుడు పొన్నాడ అప్పలనాయుడు అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యా దు అందినట్లు ఎస్. ఐ జనార్ధన నాయుడుతెలిపారు. శనివారం నాడు ఉదయం నుండి ఇంట్లో నుండి బయటకువెళ్లి,తిరిగి ఇంటికిచేరక పోవటంతో, వారి కుటుంబ సభ్యుల ఆందోలన వ్యక్తం చేశారు.ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ నాయుడు చెప్పారు.

# పీవీకి భారత రత్న రావడం తెలుగు వారు గర్వించదగ్గ విషయం



**బొబ్బిలి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** భారత మాజీ ప్రధాని, దార్శనికుడు స్వర్గీయ శ్రీ పీవీ నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం భారతదేశ అత్యున్నత పురస్కారం అయిన భారత రత్న ఇచ్చి గౌరవించడం మన తెలుగు వారు గర్వించదగ్గ విషయం అని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పుట్టుకతో కాదు చేతలతో గొప్పవాడవుతాడు అనేందుకు నిదర్శనం పీవీ. దేశం దాదాపు దివాళా తీసే పరిస్థితుల్లో తొమ్మిదవ ప్రధానిగా సాహసోపేతంగా ఆయన తీసుకున్న నిర్ణయాలే నేడు భారత్ ను ఆర్థికంగా నిలబడేట్టు చేసాయనడంలో ఎలాంటి సందేహం లేదు అన్నారు. భారత దేశ ప్రధానిగా పదవి చేపట్టిన తొలి దక్షిణాదిగానే కాకుండా ఏకైక తెలుగు వ్యక్తిగా ఆయనకు పేరుంది. నెహ్రూ, గాంధీ కుటుంబ సభ్యులు కాకుండా కాంగ్రెస్ నుండి ప్రధానిగా ఎన్నికైన తొలి వ్యక్తి మన పీవీ కావడం మరో విశేషం. ఆర్థిక వేత్త అయిన మన్మోహన్ సింగ్ ను తన కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా నియమించి ఆయనకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చి ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడంలో పీవీ కీలక పాత్ర పోషించారు. సౌమ్యుడు, మృదు భాషి, వివాద రహితుడు,బహూ భాషా కోవిదుడు, అపర చాణుక్యుడిగా పేరు పొందిన పీవీకి భారత రత్న ఇచ్చి గౌరవించడం ముదావహం. ఎప్పటినుండో పీవీ నరసింహారావు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ ఉన్నా అది నేటికి నెరవేర డం చాలా సంతోషం. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని దామోదర రా వు అన్నారు. ఆయనతో పాటు స్పోర్ట్స్ రిక్రిషియేషన్ క్లబ్ కార్యదర్శి సిరిపురపు ప్రసాద్ పాల్గొన్నారు.

# సూర్య పార్వతీపురం

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

### ఆర్టీసీ డిపో మేనేజర్ ఈ ఎస్ కె దుర్గ



**పార్వతీపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** రక్తదానం చేసి ప్రజలు ప్రాణదాతలు కావాలని ప్రజా రవాణా పార్వతీపురం డిపో ప్రబంధకురాలు ఎస్ కే దుర్గ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆర్టీసీ సిబ్బందితో జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. శిబిరం ద్వారా పలువురు ఆర్టీసీ కార్మికులు ఉదారంగా రక్తదానాన్ని ఇచ్చి వారి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దుర్గ మాట్లాడుతూ రక్తదానం చేయడం చాలా ఉన్నతమైన అంశమని రక్తాన్ని ఇవ్వడం ద్వారా ఆయా వ్యక్తుల ఆరోగ్య స్థితి మరింత ఉత్సాహవంతం అవుతుంది తప్ప అపోహలు ఉండవని ఉద్ఘాటించారు. ప్రమాదాలకు గురైన వ్యక్తులకు రక్తం కొన్నిసార్లు అత్యంత అవసరం అవుతుందని ఆ సమయంలో దాతలు ఇచ్చే రక్త దానం నిల్వలు వారి ప్రాణాలకు ఎంతో ఉపయోగత్వం కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి ఉత్సాహంగా రక్తాన్ని ఇచ్చిన కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు.

**శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర చికిత్సలు..**

రవాణా శాఖ భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు నేత్ర పరీక్షలు చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిపో మేనేజర్ దుర్గా అందుబాటులో ఉన్న కార్మికులందరూ విధిగా నేత్ర పరీక్షలు చేసుకోవాలని ముఖ్యంగా వాహన చోదకులు పరీక్షలను చేసుకుని తమ కంటి చూపు సామర్థ్యాన్ని చూసుకోవాలని పిలుపునిచ్చారు.నేత్ర పరీక్షలు చేయటానికి ముందుకు వచ్చిన శంకర్ ఫౌండేషన్ వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న డ్రైవర్లు కండక్టర్లు నేత్ర పరీక్షలు చేసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు మరిపి శ్రీనివాసరావు, తమ్మి రెడ్డి వెంకట్ నాయుడు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించండి




**పార్వతీపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఎన్నికల శిక్షణా కార్యక్రమాలపై దృష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. జిల్లా కలెక్టర్ లతో ఎన్నికల సంసిద్ధతపై ఎన్నికల ప్రధాన అధికారి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో వివిధ విభాగాల క్రింద సిబ్బంది నియామకం ముందస్తుగా పూర్తి చేయుటకు చర్యలు చేపట్టి వారికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఓటరుగా చేరుటకు, చేర్పులు మార్పులకు ఇచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆయన అన్నారు. ఎన్నికల గుర్తింపు కార్డులు ఓటర్లకు సకాలంలో పంపిణీ చేయుటకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు, బందోబస్తు, వాహనాలు తదితర ఏర్పాట్లపై శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుటకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల సిబ్బంది జాబితాలు సిద్దం చేశామని, సెక్టార్ అధికారులు, ఇతర విభాగాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమగు మౌళిక సదుపాయాలు వారం రోజులలో పూర్తి కాగలదని ఆయన పేర్కొన్నారు. అందుతున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మేట మూలంగా

# త్రాగునీరు సరఫరాకి ఇబ్బంది

### ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** పైలెట్ ప్రాజెక్టు కింద సిర్లం గ్రామం వద్ద సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసిన 6 మంచినీటి బావుల్లో కొన్ని సాంకేతిక లోపం మూలంగా ఇసుక చేరి మేటలు వేయడంతోనే మోటార్లు నడవక త్రాగునీరు సరఫరాకు ఇబ్బంది ఏర్పడింది తప్ప ఇంకే రాజకీయ కోణంతో లేదని ఎమ్మెల్యే జోగారావు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిస్థితులను తెలుసుకోకుండా ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. శనివారం పార్వతీపురం మండలానికి చెందిన పంచాయతీల సర్పంచులు ,ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీ తో కలిసి అధికారుల బృందంతో నేరుగా శర్లాం గ్రామంలోని పైలెట్ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గో చెక్క జందాల విభాగానికి అలాగే రెండో దశలో నర్సిపరానికి సంబంధించి ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద 32 కోట్ల రూపాయలు కేటాయించిందని దీని మూలంగా అరవై వేల మందికి మంచినీరు సరఫరా జరుగుతుందన్నారు. గడిచిన కొద్ది రోజుల క్రితం నీటి బావుల్లో ఇసుక చేరడంతో నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని మోటార్లు మరమ్మత్తు కావడంతోనే ఇది ఏర్పడిందని తెలిపారు ప్రస్తుతం ఇసుక మేటర్ తొలగించే ప్రక్రియ జరుగుతుందని యుద్ధ ప్రాతిపదికన పనులు చేసి మరికొద్ది రోజుల్లో పార్వతీపురం మండలానికి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు క్షేత్రస్థాయిలో పరిస్థితి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

# బురద కుంటలో తాగునీటి బోరు

- కలుషితమైతే ఎవరిది బాధ్యత
- పట్టింపులేని ఆర్టీసీ అధికారులు



**పార్వతీపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అది నిత్యం ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే ఆర్టీసీ వాహనాల ఇన్ గెట్ ప్రాంతం. అక్కడ అధికారికంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాఫీ ఫలహారాల దుకాణం. నిత్యం వందలాది మంది అక్కడ టిఫిన్ చేస్తూ తాగునీటిని ఆ బురద గుంటలోని మోటార్ ద్వారా వచ్చిన నీరును వాడటం పరిపాటి. అయితే సాక్షాత్తు ఆ బోరు పైపులైను పక్కనే ఉన్న మరుగు కాలువ నుండి వస్తుండడంతోఎప్పుడు పరిస్థితి మారి పైప్ లైన్ లీకై బురద నీరు దాంట్లో కలిసి కలుషితమై కస్టమర్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతో నన్న భయానక పరిస్థితి తలెత్తింది.ఇది గత కొంతకాలంగా ఉన్నప్పటికీ పర్యవేక్షించాల్సిన ఆర్టీసీ అధికారులు సిబ్బంది మీనా వేషాలు లెక్కిస్తుండడంతో అనారోగ్యం పాలవటం కస్టమర్ల వంతు అవుతుందని బాహటంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పైపులైను పరిసరాలను సవరించకపోతే రాబోయే రోజుల్లో ప్రయాణికుల అనారోగ్యానికి సమస్త కారణమవుతుందన్న గుసగుసలు వస్తున్నాయి. తక్షణమే స్పందించి పైపులైను సక్రమ రీతిన నిర్వహణ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయాణకులు కోరుతున్నారు మరి అధికారులు చిత్తం ఎలా ఉంటుందో వేచి చూద్దాం.

# బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం



**రావికమతం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ శనివారం మండలంలో వివిధ గ్రామాల్లో పల్లెక పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడివాడ, అర్జాపురం తదితర గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గూటాల చిన్న పర్యటించారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఉజ్వల, పథకంలో భాగంగా నిరుపేదలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, బియ్యం పంపిణీ, పంపిణీ చేస్తున్నారు రక్షణ రంగం, ఆర్థిక రంగంలలో గణనయమైన అభివృద్ధి సాధించి అగ్ర రాజ్యానికి దీటుగా ఎదిగిందన్నారు సున్నితమైన అయోధ్య రామ మందిర వివాదాన్ని పరిష్కరించి మతసామరస్యాన్ని కాపాడిందన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరాలుతో రూపొందించిన క్యాలెండర్ ను కరపత్రాలను పంపిణీ చేశారు.

# పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

### డి.ఎం.ఓ



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** పిల్లలు వాళ్ళు వ్యాధుల బారిన పడకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్రావు అన్నారు. శనివారం అయినా మండలంలోని గుచ్చిమి, నీలకంఠాపురం గ్రామాల్లో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. చిన్నారులకు వేస్తున్న టీకాల వివరాలు ఎన్సిసి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. టీకాలు యొక్క ఆవశ్యకతను చిన్నారులతో పాటు వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా పోలియో, నిమోనియా, అతిసారం, క్షయ ,హెపటైటిస్, తట్లు, కోరింత దగ్గు వంటివి బారిన పడకుండా ఈ టీకాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

# నగరంలోని 10, 13 డివిజన్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్:రిజొమరోసారి శాసనసభ్యునిగా ప్రజల అవకాశాన్ని ఇస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు నగరంలోని 10, 13 డివిజన్లో వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభోత్సవం చేశారు. 10వ డివిజన్లోని రాజుల వీధిలోను, 13వ డివిజన్లోని కూరాకుల వీధిలోను రహదారులు, కాలువలను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. దాదాపు 75 శాతం మేర పనులు పూర్తి చేయగలగామన్నారు. మరోసారి శాసనసభ్యునిగా గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో మారుమూల ప్రాంతాలలో సైతం అన్నిచోట్ల కాలువలు రహదారులు విద్యుత్ దీపాలు వంటివి ఏర్పాటు చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు



స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వెనువెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపామన్నారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా నిధుల కొరత లేకుండా అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఒకవైపు ఆహ్లాదకరంగా, మరోవైపు వినోదాత్మకంగా అవసరమైన అన్ని అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గతంలో నగరం ఎంతో వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని చిన్నచిన్న సమస్యలను కూడా తీర్చలేని దుస్థితిలో పాలకులు ఉండేవారిని అన్నారు. వారానికోసారి మంచినీటిని సరఫరా చేస్తే పరిస్థితి నుండి ప్రణాళిక బద్ధమైన వ్యూహరచన చేసి రోజు విడిచి రోజు నీటి పంపిణీని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ల దృష్టికి తెచ్చినట్లయితే సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఎన్నికలు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడమే తమ అభిమతమని అన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటమే తమ ఉద్దేశమని అన్నారు. నగర మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గతంతో పోల్చినట్లయితే ప్రస్తుతం నగరం ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేని పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జిలు ముద్దాడ మధు, స్థానిక కార్పొరేటర్లు ఇసరపు రేవతి దేవి, నాయన పద్మ, రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిటీ ఎన్నిక



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 10(మేజర్ న్యూస్ ):శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం నూతన కార్యవర్గం ఎంపిక.. నూతన కార్యవర్గ సభ్యులు చైర్మన్ రేయ్యి శంకర్ రెడ్డి, సభ్యులుగా శోభారాణి, మారమ్మా, రమణమ్మ, లక్ష్మి, ప్రసాద్, భీమరాజు, ఎన్నిక కాబడ్డారు. కమిటీసభ్యులుతో అర్చకులు సోమశేఖర్ శర్మ అందరు కలిసి ఉప శాసన సభపతి శ్రీ కొలగట్ల వీరాభద్ర స్వామి గారిని మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించి పుష్ప గుచ్చాము తో సత్కరించారు... వారు ఆలయ అభివృద్ధి కి తోడ్పాడట అన్నారు...ఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ పాల్గొన్నారు

## లోకేష్ బహిరంగసభను జయప్రదంచేయండి



గరుగుబిల్లి, ఫిబ్రవరి10, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల శంఖా రావంలో భాగముగా ఈనెల 13వ తేదీన ఎర్రన్నగుడి ఎర్రన్నగుడి జంక్షన్ లో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తోయక జగదీశ్వరి అన్నారు.ఈసందర్భంగా బహిరంగ సభను నిర్వహిం చనున్న ప్రదేశంను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శని వారం పరిశీలించారు. అనంత రం జరిగిన సమావేశం లో టిడిపి ఇన్చార్జి జగదీశ్వరి మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సభను జయ ప్రదం చేయాలన్నారు. అదే విధంగా మండలంలో అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్య లో సభకు తరలించాలని కోరా రు.ఈకార్యక్రమంలో నాయ కులు ఎం పురుషోత్తమునా యుడు,అంబటి రాంబాబు, ముదిలిబాబు విజయవా%శీ%కుశం, డొంకాడ రామకృష్ణ, పెద్దిం టి పూర్ణచంద్రరావు, కోట సుమ న్, వావిలపల్లి దివాకర్,యడ్ల శ్రీనివాసరావు, ఆర్నిపల్లి గంగాధరనాయుడు, బొచ్చ జగదీష్,ఎం నారాయణస్వా మి, మరడాన రామారావు,జన సేననాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ నుమరింత అభివృద్ధి పథంలో నడిపించాలి

**రైతులకుమెరుగైనసేవలు అందించాలి**

**ఎంపీపీరామారావువెల్లడి**

గరుగుబిల్లి, ఫిబ్రవరి10, మేజర్ న్యూస్:ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంను మరింత అభివృద్ధి పథంలో నడిపించా లని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా శనివారం బొబ్బిలి వెంకట దామోదర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులుగా వెంకటదామో దర్ చే సీఈవో నడుపూరు గుంపస్వామి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ పిఎసిఎస్ ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన దామోదర్ ను కోరారు. పిఎసి ఎస్ అధ్యక్షులుగా ఉన్న బొబ్బి లి అప్పలనాయుడు మృతి చెందడంతో ఆ ఇంటికే మరలా పదవిని ఆ ఇంటికే ఇవ్వాలని మాజీ ఉప ముఖ్య





మంత్రి, కురుపాం నియోజకవర్గ%శీ% శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి నిర్ణయం తీసుకోవడం మేరకు వెంకట దామోదర్ కు పదవిని కట్ట బెట్టడం జరిగిందన్నారు. గరుగుబిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతుల అవసరమైన రుణాలను మంజూరు చేయాలన్నారు. పెద్దూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణ మ్మ,ఉప సర్పంచ్ తెర్లి యల్ల మునాయుడులు మాట్లాడు తూ ఆయా గ్రామాల రైతులకు విరివిగా రుణాలను అందజేసి బ్యాంకును మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని నూత న అధ్యక్షుడు దామోదర్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ ప్రతినిది నేరడు బిల్లి జనార్ధననాయుడు, పిఎసి ఎస్ సభ్యులు బత్తల పకీరు నాయుడు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు రామి నాయుడు, నల్ల శ్రీరాములు నాయుడు, మూడడ్ల అప్పారా వు, గుంట్రెడ్డి జగన్నాథం నాయుడు బొబ్బిలి పెద్దబాబు,మర్రాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నా రు.

## కంటకాపల్లి. కాటకాపల్లి గ్రామాలలో నీళ్ల ట్యాంకులను ప్రారంభించిన ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస .కంపెనీలు ఉంటేనే ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయని స్థానిక శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు అన్నారు ఈ మేరకు ఆయన శారదా స్టీల్స్ యాజమాన్యం వారు సి ఎస్ ఆర్ నిధులతో కంటకాపల్లి 16 లక్షల వ్యయంతో 30 వేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకును . కాటకాపల్లి గ్రామాలలో 14 లక్షల రూపాయలతో పదివేల లీటర్ల సామర్థ్యం గల మంచినీరు ట్యాంకును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదగా శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలతోనే గ్రామాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు పెద్దపీట వేసి రాష్ట్రానికి పెట్టుబడును భారీ ఎత్తులో రాబట్టాలని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక పరిశ్రమలకు ఎన్నో రాయితీ లిస్టు పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మంచినీరు ట్యాంకర్ తో ప్రతి ఇంటికి కూడా పూర్తిస్థాయిలో మంచినీరు అందించే అవకాశం ఉందని. మండలంలో చాలావరకు శారద యాజమాన్యం సహాయంతో కంటకాపల్లి పాఠశాలలో స్కూల్ భవనాలు రోడ్డుపై పలు బస్టాప్ లు నిర్మించారని తెలియజేశారు యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ. పిఏసిఎస్ చైర్మన్ గోరపల్లి శివ మదన అప్పల రమణ. పీఎస్ఎన్ పాత్రుడు కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దళిత వాడల అభివృద్ధికి దళిత పంచాయతీలు ఏర్పాటు చేయాలి.



పాయకరావుపేట ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్.రాష్ట్రంలోని మూడువేల దళితవాడలను దళిత పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి సునీల్ కుమార్ ఐ.పీ.ఎస్ డిమాండ్ చేశారు. శనివారం పాయకరావుపేటలో దళితవాడ పంచాయతీ సాధన సంకల్ప సభ నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పి.వి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఎంతగా అభివృద్ధి చెందుతున్న దళితులు తలరాతల మారలేదని అన్నారు.దళితులు అభివృద్ధి చెందాలంటే దళితవాడలను పంచాయతీలుగా చేసి దళితుల సర్పంచులుగా పాలించాలని అన్నారు.దళితవాడలు ప్రత్యేక పంచాయతీలు అయితే మంజూరయ్యే నిధులతో ప్రతి దళితవాడను గేటెడ్ కమ్యూనిటీ మాదిరిగా తీర్చిదిద్దచ్చని అన్నారు. సబ్ ప్లాన్ నిధులు 20వేల కోట్లు ఉన్నప్పటికీ ఖర్చు చేసేందుకు ప్రభుత్వం వద్ద ప్రణాళిక లేదని, ఆ నిధులతో దళిత వాడల అభివృద్ధి,దళిత విద్యార్థులకు స్కాలర్ షిప్పులు,డాక్టర్లు, ఇంజనీర్లు చదివిన వారికి ఆసుపత్రులు,పరిశ్రమలు పెట్టుకునే విధంగా రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,జ్ఞానేశ్వరి,గార ప్రసాద్,పెదపాటి మేఘరంజన్,ఇంజరపు సూరిబాబు,పల్లా విలియం కేరి,నెలపర్తి అర్జున్,దిలీప్,బోడపాటి శ్రీను,ఏఐఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజీవన విధానానికి మెరుగులుదిద్దే అధికారి జీవితం

గరుగుబిల్లి, ఫిబ్రవరి10,మేజర్ న్యూస్: తోటపల్లి జట్టు ట్రస్టు లో "సుస్థిర జీడి తోటలో అంతర పంటలు -మహిళా సంఘాలతో సమన్వయంపై శనివారం అవగాహన సదస్సు" జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్రి చెన్నా రెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెం ట్ డైరెక్టర్ జనరల్ ఆర్ పి సిసోడియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి పారి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పాల్గొన్న పలువురు ప్రకృతి వ్యవసాయంలో జీడి తోటల సాఫల్యతను సమీక్షిం చారు. ఈ కార్యక్రమంలో జట్టు ట్రస్ట్ సౌజన్యంతో అశేష జీడి రైతుల సమాఖ్య తరపున ఆర్ పి సిసోడియా కు "మన్య దీపధారి" అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిసోడియా తాను అంకితం పుచ్చుకున్న "ప్రకృతి వ్యవసా యంలో జీడి సాగు విధి విధా నాలు" పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. జీడీ పంటల ద్వారా అభివృద్ధి చెందిన పలువురు రైతులకు "ఆర్పి జీడి రత్న" అవార్డులను సిసోడియా చేతుల మీదుగా బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ముఖ్య అతిథి సిసోడియా గతంలో మన్యం జిల్లాలో ఐటీడీఏ పి ఓగా పనిచేసినప్పుడు తన వృత్తి జీవితాన్ని నెమరు వేసుకున్నారు. నిరంతరం కష్టపడి గిరిజన జీవితాల్లో మెరుగులు దిద్దేందుకు వారు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. నిజాయితీగా పని చేసినప్పుడు చాలా అవాంతరాలు ఏర్పడతాయని వాటిని లెక్క చేయకుండా వెళ్లిన వారు మాత్రం కార్య సాధకులు అవుతారని తెలిపారు.వారు చేసిన ఆ పథకాల కృషి నేడు ప్రజలకు అందుతుందని ఎంత సంతో షాన్ని వ్యక్తం చేశారు. భవిష్య త్తులో అవకాశం లభిస్తే ఈ ప్రాంతానికి మరిన్ని సేవలు అందించేందుకు తమ ఉత్సాహాన్ని ప్రకటించారు. సిసోడియా రాకను తెలుసు కున్న గిరిజనులు తండోపతం దాలుగా వచ్చి ఆయనను కలుసుకున్నారు. ఈ సంద ర్భంగా సుసోడియా కృత జ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుసోడియా చేతుల మీదుగా అందుకున్న సత్కారానికి ఎంతో పులకించి పోయారు.అతిథులు అందరూ సిసోడియా సేవలను ఎంతగా నో ప్రశంసించారు.ఈకార్యక్ర మంలో అతిథిగా పాల్గొన నాబార్డు డిడిఎం టీ నాగార్జున మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే వారికి ప్రజల గుండెల్లో స్థానం ఉంటుందని, వారిని ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని, నీతిగా బ్రతికే



వారికి ధైర్యం ఉంటుందని అందుకు నిదర్శనం ఈరోజు హాజరైన జన సందోహం అన్నారు. డి పి ఎం షణ్ము ఖరావు మాట్లాడుతూ 30 కిందటి ఒక ప్రయత్నం నేడు లక్షలాది ఎకరాలకు విస్తరిం చిందనీ, జీడిలో ప్రకృతి వ్యవసాయ విధానాలు గూర్చి వివరిస్తూ మహిళా సంఘాల సభ్యుల పాత్ర చాలా ముఖ్య మని తెలిపారు.పి కొండలరావు మాట్లాడుతూ జీడీలో పంట గిరిజనుల గుండెకాయని, గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి జీడితోటలు ఉపకరించాయని అన్నారు. ప్రముఖ రచయిత రౌతు వాసుదేవరావు మాట్లాడుతూ జీడి తోటల పెంపకంతో పాటు అక్షరాస్యత ఉద్యమం ముందుకు తీసుకెళ్లిన ఘనత ఆర్ పి సిసోడియాదే అన్నారు.మాజీ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠం మాట్లాడుతూ జీడి ప్రాసెసింగ్ సౌకర్యాల ఏర్పాటుతో మరింత లబ్ధి చేకూరగలదని అన్నారు. ఆర్ వై ఎస్ ఎస్ కన్సల్టెంట్ కె.రమాప్రభ మాట్లాడుతూ సిసోడియా వంటి అంకిత భావం, నిజాయితీ గల అధికారితో పనిచేయడం అదృష్టమని చెప్పారు, జట్టు ట్రస్ట్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సరోజ్ ప్రహరాజ్, సినీ గేయ రచయిత మరియు బడి నుండి పొలం బడికి కన్సల్టెంట్ శివాజీ, రచయితలు, మార్కొండ నూ కం నాయుడు,గొల్లు మురళీ మోహన్ సామాజిక వేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

## పిఏసిఎస్ అధ్యక్షులుదా మోదర్‌కుఘనంగా సన్మానం



గరుగుబిల్లి, ఫిబ్రవరి10, మేజర్ న్యూస్: మండల కేంద్రం ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన బొబ్బిలి వెంకట దామోదర్ కు శనివారం ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా దామో దర్ కు ఎంపీపీ ఉరిటి రామా రావుతో పాటు,వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవా తి జోజి తదితరులు శాలు వకప్పి ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి పెద్దూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ ఉపసర్పంచ్ తెర్లి యల్లమునా యుడు, నేరేడుబిల్లి జనార్ధన నాయుడు, రౌతు రామినాయు డు నల్ల శ్రీరాములునాయుడు, మూఢడ్ల అప్పారావు, గుంట్రెడ్డి జగన్నాథం నాయుడు మర్రపు శ్రీనివాసరావు,బొబ్బిలి పెదబా బు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో నిజాయితీ నిబద్ధత అవసరం



గు ర్ల ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్..రాజకీయాలలో నిజాయితీ నిబద్ధత చాలా అవసరమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు శనివారం తేట్టింగి.గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభోత్సవం నిర్వహించారు గ్రామములో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేసింది చెప్పాలని ప్రజల్లో నమ్మకం చాలా అవసరం అన్నారు అలాంటి రాజకీయాలు తన జీవితంలో చేశానని నీతి నిజాయితీగా పనిచేసి అభివృద్ధి సాధించాను అన్నారు అలాంటి వ్యక్తులను ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు తనకు ప్రజలను ఓటు అడిగి హక్కు ఉందన్నారు తాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించాను అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గానికి మంచి పనులు చేసి ప్రజలకు దగ్గరయ్యాను అన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బెల్లనచంద్రశేఖర్ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారం బృందం మండల ఎంపీపీ ప్రమీల జడ్పిటిసి అప్పల నాయుడు కెవి సూర్యనారాయణ రాజు గ్రామ సర్పంచ్ జమ్ము పార్వతి స్వామి నాయుడు మండల వైయస్సార్ పార్టీ నాయకులు మండల అధికారులుపాల్గొన్నారు

## పాతసుంకరపాలెం గ్రామంలో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన. ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస, ఫిబ్రవరి 10 మేజర్న్యూస్:పంచాయతీ శివారు పాత సుంకరపాలెం గ్రామంలో కంటకాపల్లి పంచాయతీ పరిధిలో గల శరడామెటల్స్ అండ్ ఎల్లోయి స్ కర్మాగారం సి ఎస్ ఆర్ నిధులు 14 లక్షల రూపాయలు ఫర్నిచర్ తో కలిసి నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు శనివారంప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు ఉంటే ఆ ప్రాంతాల్లో ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వాలే కాకుండా ఇలాంటి పరిశ్రమలు ఉంటే ఒకవైపు యువతకు ఉపాధి. మరోవైపు గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.దీనికి నిదర్శనం శారద యాజమాన్యమైన ని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న శారద యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ. పిఏసిఎస్ చైర్మన్ గొర్రపల్లి శివ. మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి. మండల పార్టీ అధ్యక్షులు ఒబిన నాయుడు నాయకులు మదిన అప్పల రమణ. పిఎస్ఎన్ పాత్రుడు. పెద్ది రెడ్ల సూరిబాబు గొరపల్లి రవి కుమార్.ఎం ఈ ఓ. శ్రీనివాసరావు. శారద యాజమాన్యం ప్రభాత్ మోహన్. సీనియర్ జీఎంహెచ్ఆర్. అనంత కుమార్ సీనియర్ జీఎం మెకానికల్. సన్యాసిరావు డి జి ఎం హెచ్ ఆర్. మురళీకృష్ణ ఏజీఎం హెచ్ఆర్. శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా మ్యానిఫెస్టో తయారీకి

# ప్రజాసంఘాలు సిద్ధం కావాలి

**భీశెట్టి బాబ్జి,ఉత్తరాంధ్ర చర్చావేదిక కో కన్వీనర్**



విజయ నగరం బ్యూరో ఫిబ్రవరి 10(మేజర్ న్యూస్ ):రాష్ట్రంలో జరగబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల తేదీలు విడుదలకి ముందే ఉత్తరాంధ్ర లోని ప్రజా సమస్యలపై ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల ప్రజాసంఘాల ప్రతినిధులు,ఉత్సాహవంతులు ప్రజా మ్యానిఫెస్టో తయారు చెయ్యాలని ఉత్తరాంధ్ర చర్చా వేదిక కో కన్వీనర్ భీశెట్టి బాబ్జి అన్నారు,శనివారం స్థానిక గురజాడ పబ్లిక్ స్కూల్లో పౌర వేదిక ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయిన పరిస్థితి నెలకొందని వాటి పరిష్కారానికి నాయకులు దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు,ఉత్తరాంధ్ర లోని సహజ వనరులను దోచుకోవడానికి స్థానికేతరులు ఎమ్మెల్యేలు, ఎంపీలు గా పోటీచేసి దోచుకుంటున్నారని,అందుకే ప్రజా సమస్యలపై పోరాటం రాకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని, స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటు,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి,విభజన హామీలు ఎక్కడివక్కడే ఉన్నాయని అన్నారు,విజయనగరం జిల్లాలో ప్రోజెక్టులు పూర్తి కాలేదని,భీమసింగీ షుగర్ ఫ్యాక్టరీ ని అక్రమంగా మూతవేశారని,కొఠియా గిరిజనులు సమస్యలు పరిష్కారం కాలేదని,జిల్లా కి క్యాన్సర్ ఆసుపత్రికి అత్యంత అవసరమని అన్నారు,రౌండ్ టేబుల్ సమావేశంలో దవడ కొండ బాబు,జాగరపు ఈశ్వరప్రసాద్,రాయి పద్మావతి, దుక్క శేఖర్,కనకాచారి,మజ్జి పద్మావతి,కాంచన,కోటంశెట్టి శ్రీనివాసరావు, పట్నాల శ్రీనివాసరావు, ఒబ్బిన సత్యనారాయణ, శిమ్మశ్రీను, గోపి,పైడి నాయుడు,పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నార్త్ షిరిడి సాయిబాబా

# ఆలయ వార్షికోత్సవములు

ఆరిలోవ, ఫిబ్రవరి 10,( మేజర్ న్యూస్ ) జీవీఎంసీ, 12వ వార్డు, చినగదిలి లో వెలసియున్న నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయంలో నేటి నుంచి 13వ వరకు ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడా నికి ఆలయ ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తుంది. ఈ మూడు రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలు, బాబాకు ప్రత్యేక అలం కరణలు, భజన కార్యక్రమాలు, ఊరేగింపు, పవళింపు సేవ, సేజ్ హారతి, అన్నాభిషేకం వంటి విశేష కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.



# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లపై సి.ఇ.ఓ సమీక్ష

**జిల్లాలో చేస్తున్న ఏర్పాట్లపై వివరించిన కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్**

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 10 :(మేజర్ న్యూస్):పోలింగ్, కౌంటింగ్ విధులు మినహా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇతర బాధ్యతలు నిర్వర్తించే ఎన్నికల అధికారులందరికీ యీ నెలాఖరులోగా అవసరమైన శిక్షణలు పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై ఎన్నికల కమిషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణతో నేరుగా సంబంధం వున్న అధికారులు ఎవరైనా సోమవారం నాటికల్లా వారికి ఇచ్చిన పోస్టింగ్స్ మేరకు చేరనట్లయితే తమకు తెలియజేయాలన్నారు. ఆయా జిల్లాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమ్యూనికేషన్ ప్లాన్, రవాణా ప్లాన్, ఓటరు ఫోటోగుర్తింపు కార్డుల పంపిణీ, ఓటర్ల జాబితాలకు సంబంధించిన అప్పీళ్ల పరిష్కారం, పోలింగ్ సిబ్బంది నియామకం, భద్రతా సిబ్బంది నియామకం తదితర అంశాలపై ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో చేసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి వివరిస్తూ ఇప్పటికే పోలింగ్ అధికారుల వివరాలన్నీ ఎన్నికల వెబ్సైట్లో నమోదు చేశామని, మైక్రో అబ్జర్వర్ల సమాచారం కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 16 మినహా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్ల సదుపాయం కల్పించామని, 16 కేంద్రాల్లోనూ కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణం వారం రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. జిల్లాలో ఒక పోలింగ్ కేంద్రానికి కేవలం ద్విచక్ర వాహనం ద్వారా మాత్రమే చేరుకునేందుకు




అవకాశం వుందని, అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలిస్తున్నట్టు చెప్పారు. ఐదు పోలింగ్ కేంద్రాలకు మొబైల్ కనెక్టివిటీ లేదని ఆయా ప్రదేశాలకు కమ్యూనికేషన్ ఏర్పాట్లపై టెలికాం అధికారులతో చర్చిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల అవసరాలకు 25 నుంచి 30శాతం మంది మాత్రమే భద్రతా సిబ్బంది అందుబాటులో వున్నారని, ఇతర యూనిఫాం సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చి ఎన్నికల విధుల్లో వారి సేవలను ఉపయోగించుకుంటామన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఆర్.డి.ఓ.లు సాయిశ్రీ, ఎం.వి.సూర్యకళ, ఎస్.డి.సి.లు మురళీకృష్ణ, సుధారాణి, ప్రమీలా రాణి, సిపిఓ పి.బాలాజీ, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, డి.ఎస్.ఓ. మదుసూధన్, జిల్లా ఆడిట్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

### జ్యోతి బాపూలె బి.సి బాలికల పాఠశాల
## ప్రీవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండల లోని జమ్మదేవి పేట లో వున్నా జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవె సాల నిమిత్తం ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నిమిత్తం 4 వ తరగతి చదువుతన్న బి సి బాలికలు దరకాస్తు చేసుకోవాలని పాఠశాల ఎచ్ ఎం యూ విజయకుమార్ తెలిపారు మార్చి 31 లోపు ఆన్ లైన్ లో దరకాస్తు చేసుకోవాలని సూచించారు ఆన్ లైన్ లో దరకాస్తు చేసేటప్పుడు జ్యోతి బా పూలే కొత్తవలస పేరుతో ఉంటుంది అని అయితే సీట్ వచ్చాక జమ్మదేవి పేట లో ఈపాటశాల వుంధని తెలిపారు తల్లి దండ్రుల ఆదాయము లక్ష లోపు ఉండాలని గుర్తింపు పొందిన ప్రభుత్వ ప్రవేటు పాటశాలల విద్యార్థులు దరకాస్తు చేసుకునేందుకు అర్హులు అని అన్నారు

## గౌరవ వేతనం పెంచాలి
### పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలి



**సీతంపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అక్కలు, చెల్లిలలు, నాఎస్టి, నా ఎస్ సి లంటూ పాదయాత్ర లో ముద్దులు, తలపై దీవించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చలో విజయవాడ కార్యక్రమం చేపడితే పోలీస్‌ల ద్వారా ఇష్టా రాజ్యాంగా తమ పై దాడి చేయించారని ఇలాంటి ముఖ్యమంత్రి ని ఇంతవరకు చూడలేదని సీతంపేట మండల ఆశావర్కర్ల అధ్యక్ష, కార్యదర్సులు ఎస్ లక్ష్మి, ఎస్ దీపలు శనివారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద తమ నిరసన తెలపారు. ఈ సందర్బంగా విలేకర్లుతో మాట్లాడుతూ, పనిభారం తగ్గించాలని, 26వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని, పద వీ విరమణ బెనిఫిట్స్ మంజూరు చేయాలని, ఆశావర్కలకు ప్రభుత్వమే రికార్డ్స్ పం పిణీ చేయాలని లక్ష్మి, దీపలు తమ డిమాండ్స్ తెలియజేశారు. ఏజెన్సీ మండలం సీ తంపేట లో 118ఆశా వర్కర్లుగా పనిచేస్తున్నామని వారు స్పష్టం చేశారు. తమ న్యాయ మైన డిమాండ్స్ నెరవేర్చే వరకు తమ కార్యక్రమం కొనసాగిస్తా మన్నారు.

### మాడుగుల జగ్గన్న చావిడిలో
## చోరీకి గురైన వినాయకుని హుండీ



**మాడుగుల, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మాడుగుల స్థానిక జగ్గన్న చావిడి దగ్గర ఉన్న వినాయకుని గుడిలో హుండీ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చోరీకి గురైంది. హుండీలో సుమారు 25 వేల నుండి 30 వేల వరకు డబ్బులు ఉండవచ్చని ఇంకా భక్తులు సమర్పించిన విలువైన కానుకలు ఏమైనా ఉండవచ్చునని గుడి యాజమాన్యం తెలిపారు. స్థానిక పోలీసులకు తెలియజేశామన్నారు.

### దత్తత తీసుకున్న మందస
## మండలం అభివృద్ధి ఎక్కడ?
### : సర్దార్ బత్తిని.లక్ష్మణ్



**మందస్, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్:** రేపు నారా లోకేష్ ఇచ్చాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మెంబర్ బత్తిని. లక్ష్మణ్ టీడీపీ శ్రేణులులకు సవాలు చేస్తూ ఉద్దానం ప్రాంతంలో 2018 సం,,తితిలి తుఫాన్ తో అత్యంత నష్టపోయిన మందస మండ లాన్ని దత్తత తీసుకున్న జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ.నారా లోకేష్ గత 6 సం,,లలో ఎన్ని సేవా కార్యక్రమాలు,ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్ని కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం చేశారో ఈ ప్రాంత ప్రజలకు తెలియ జేసి మీరు ఉద్దానంలో అడుగుపెట్టాలని ఉద్దానం ప్రాంతం ప్రజలు తరుపున డిమాండ్ చేశారు.తితిలి సమయంలో నష్టపోయిన కొబ్బరి, జీడి రైతులకు ఇస్తున్న పరిహారం సరిపోవడం లేదని అడిగితే అన్ని డబ్బులు ఎక్కడ ప్రశ్నించారు.2018 అక్టోబర్ నెల నుంచి 2019 జూన్ వరకు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కనీసం ఒక్క రూపాయి కూడా అభివృద్ధి నిధులు ఇవ్వలేకపో యారుఅ న్ని, ఉద్దానం లో కిడ్నీ వ్యాధితో ఇబ్బందులు పడుతున్న వారికి కనీసం హరిపురం టౌన్ లో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చెయ్యలేని దద్దమ్మ ఇప్పు డు ఏ మొ ఖం పెట్టుకొని మళ్ళీ ఇప్పుడు శంఖారావం అంటూ ఉద్దానంలో అడుగు పెడుతు న్నారు, ఉద్దానంలో అడుగు పెట్టె ప్రజలకి టీడీపీ మ్యానిఫెస్టోలో ఏమి అభివృద్ధి పనులు చేస్తారో తెలియజేసి అడుగుపెట్టాలని డిమాండ్ చేస్తున్నాట్లు తెలిపారు.

### టిడిపి యువనేత నారా లోకేష్
## శంఖారావం సమావేశానికి తరలిరండి
### మండల కన్వీనర్ మొఖలింగం పిలుపు



**సీతంపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** సీతంపేట మండలం తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షుడు తోట ముఖలింగం గారు మాట్లాడుతూ 2024 రానున్న ఎన్నికల శంఖారావం సభకు మన పాలకొండ నియోజకవర్గంకు వస్తున్న టీడీపీ యువనేత నారా లోకేష్ బాబు సభను విజయవంతం చెయ్యాలి అని నాయకులకు కార్యకర్తలకు మహాశక్తి మహిళలకు పిలుపునిచ్చారు.మన సీతంపేట మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు పాల్గొనాలి అని అందరినీ ఆదేశించారు . అందుకు ప్రతి పంచాయతి నుండి 200 మంది తగ్గకుండా మన సీతంపేట మండలం తెలుగు తమ్ముళ్లు అక్కచెల్మమ్మలు బలం ఎంటి అన్నది ఈ నెల 13బుధవారం సంఖారావాం సభలో మనం నిరుపించోవల్సిన అవర్శ్యకథ ఉంద న్నారు. కావున ప్రతి ఒక్కరూ విజయవంతం చేస్తారు అని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమం లో ఐటీడీపి కోఆర్డినేటర్ ఇమరకపవన్, బి సి సెల్ అధ్యక్షుడు రత్నాల రంగ నాదం, స్ సి సెల్ అధ్యక్షుడు గంటా సుధ,క్లస్టర్ ఇంఛార్జి నిమ్మక చంద్రశే ఖర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భారత్ రాజు, యూనిట్ ఇంఛార్జి సోను, ఉమ, మండల మహాశక్తి ప్రచార కర్త తోయాక సంధ్య, సంతోష్, మని, సోమునైదు, ప్రక్షం, కుర్మరవు, కృష్ణ, తదితరులు పాల్గొనటం జరిగింది.

## కేజె.పురంలో ఉచిత పశు వైద్య శిబిరం

**మాడుగుల, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని కేజె.పురం గ్రామం లో పశు వైద్య శాల వద్ద సుమోటో ఫైనాన్స్ గ్రూప్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం, రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో పాడి రైతులకు పశు గ్రాస పెంపకం, ప్రధాన మంత్రి ఉపాధి హామీ కల్పన క్రింద మరియు కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు పై అనగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో 45 మంది పాడి రైతులు పాల్గన్నా రు. ఇందులో భాగంగా 34 గర్బ కోశ చికిత్సలు, 17 సాదారణ చికిత్సలు, 28 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. 42 పశు వులకు పేడ పరీక్షలు మరియు రక్త పరీక్షలు నిర్వహించినట్లు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడు తెలియ జేశారు. ఈ శిబిరం లో సర్పంచ్ జామి రమణ బాబు, పాల కేంద్రం అధ్యక్షులు ఎల్లపు శ్రీను, ఉప సర్పంచ్‌లు, కె. జె. పురం పశు వైద్యాధికారి డాక్టర్ మణిలక్ష్మణ్, ఖండివరం పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్, ల్యాబ్ టెక్నిషియన్ కుమారి, 1962 అంబులెన్స్ డా, శైలేంద్ర, ఎస్ఎంఎఫ్‌జి బ్యాంక్ మేనేజర్ చందు, సిబ్బంది పాల్గొన్నారు.



## పోరాట వీరులు ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు
### - దుక్క గురువులు ప్రధమ వర్థంతి సభలో వక్తలు

**రణస్థలం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ వ్యవస్థాపకులు , కళాకారుడు, దళిత ఉద్యమ నేత కీ.శే. దుక్క గురువులు ప్రధమ వర్ధంతి రణస్థలం మండలం గరికిపాలేం గ్రామంలో వారి స్వగృహము యందు జరిపించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి పలు దళిత సంఘాలు హాజరయ్యాయి. ముందుగా దళిత సంఘాలు కుటుంబ సభ్యులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ దుక్క గురువులు దళితుల పట్ల చేసినటువంటి సేవలు మరువలేనివని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకొనే నాయకులు తయారవ్వాలని, పోరాట యోధులు మరణించిన ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచిపోతారని అన్నారు. ఇటువంటి పోరాట నేతలు మరణించిన తర్వాత నివాళు లు అర్పించడం కంటే బ్రతికుండేటప్పుడు వారిని గుర్తించి సన్మానించడం వారి యొక్క అనుభవాలు అందరితో పంచుకోవడం మంచిదని అటువంటి వారిని నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. అటువంటి వారిని గుర్తించి నాకు తెలియచేస్తే నేను వారిని సన్మానించి వారి యొక్క అనుభవాలు తెలుసుకొని వారు సూచనలు మేరకు అనేకమందికి మార్గ దర్శకులుగా ఉండాలని అన్నారు . జిల్లా నాయకులు కుప్పిలి రాము మాట్లాడుతూ గురువులు సమాజ సేవ చేస్తూ ప్రజల సమస్యలపై పోరాటాలు చేసే వారిని ప్రజల్లో అవగాహన కల్పించడానికి పాటల రాసి పాడేవారని ఆయన పాటలు ప్రజలను ఎంతో ఆకర్షించేవని అటువంటి వారు నిత్యము ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు. అలాగే సీనియర్ దళిత నాయకులు కుప్పిలి సీతప్పుడు మాట్లాడుతూ రణస్థలం మండలం లో దళిత మహాసభ మండల శాఖను ఏర్పాటు చేసి అనేక సమస్యల పై పోరాటానికి కారణం గురువులే అని కొనియాడారు. బోనం గురుమూర్తి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన పాత్రల పాము కుట్టి పెరిగిన పాతర్లపల్లి ప్రాంతము అని గ్రామంలో



అన్ని కలలకు నిలయమని గురువుల చిన్నప్పటినుంచే పాఠశాలలోనూ చదువుల్లో ప్రథమ బహుమతి పొందేవారని ఆటల్లో కూడా ముందుండేవారని అలాగే ఆయన ఉద్యోగరీత్య కూడా ఎన్నో అవార్డులు పొందుకున్నారని , ఆయన అనేకమైనటువంటి నాటకాలు వేసి శభాష్ అనిపించుకున్నారని, అలాగే ప్రజా సమస్యలపై స్పందించి పోరాటాలు చేసే వారిని అటువంటి నేత ఈరోజు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన ప్రతి పోరాటంలో ఆయన ఆశయాలు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా రణస్థలం మండల దళిత మహాసభ అధ్యక్షులు పల్ల నీలయ్య మాట్లాడుతూ గురువులు దళితులకు చేసే సేవ ఎన్నడు మరువలేనిదని దళిత మహాసభ పోరాటాలు చేస్తుందంటే ఆయన ఆశయాలను ముందుకు పెట్టుకుని నడిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా కార్యదర్శి దుక్క ఆదినారాయణ, రణస్థలం మండల దళిత మహాసభ గౌరవ అధ్యక్షులు సాకేటి పోతయ్య, ప్రధాన కార్యదర్శి కుప్పిలి పైడిరాజు, ఉపాధ్యక్షులు పల్ల అప్పన్న కోశాధికారి టొంపల సూరప్పుడు, సోషల్ మీడియా ప్రతినిధి ముక్కు రాము, లండ రామప్పుడు జిల్లా సభ్యులు దుంగ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు సకాలంలో నిర్వహించాలి
### - ప్రతీ ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని నివేదిక ఇవ్వండి
### - అధికారులకు మంత్రి బొత్స ఆదేశం

**చీపురుపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు బొత్స సత్యనారాయణ పలు శాఖల అధికారులు, మండల అధికారులు, పంచాయతీ సిబ్బందితో స్థానికంగా ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అభివృద్ధి పనులు, పంచాయితీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామంలో పది రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించాలని, కాలువల్లో పూడికను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేయవలసిన, మరమ్మత్తులకు గురైన విద్యుత్ లైట్లు, రోడ్లు, త్రాగునీరు, కాలువలు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై సర్వే నిర్వహించి మూడు రోజుల్లో తనకు నివేదిక అందజేయాలని వార్డు కార్యదర్శులను మంత్రి ఆదేశించారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని తనకు నివేదించాలని మంత్రి స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద ఇప్పటికే సుమారు కోటి రూపాయలతో పనులను మంజూరు చేసామని, అవసరమైతే మరో కోటి రూపాయలకు పైగా మంజూరు చేసి పనులు



చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ పనులను ఈవోపీఆర్డి, ఎంపీడీవోలు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, సర్పంచ్ ఎం.సుధారాణి, ఎంపీడీవో డి.శ్వేత, ఇఓపిఆర్డి అన్నపూర్ణాదేవి, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తుంది
### మహిళలుకు రైతులకు మానిఫెస్టో అమలు చేస్తారు

**సీతంపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** కుసిమి వారపు సంత లో శనివారంగుడ్ మార్నింగ్ సీతంపేట కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్ టి అర్ గిరిజన అభివృద్ధే లక్ష్యంగా చేసుకొని ఐటీడీఏ అందించిన ఘనత మన గిరిజనుల కోసం ఎన్నో పథకాలు తీసుకువచ్చిన, చంద్రన్న సారధ్యం వహించిన తెలుగుదేశం పార్టీ నీ గెలిపించుంచు కోవాల్సిన అవసరం ఉందని, నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు కుసిమి వారపు సంతలో గిరిజనులకు చైతన్యం చేశారు మరికొద్ది రోజుల్లో అన్ని గ్రామాల్లో పూర్తి స్థాయి లో ఈ గుడ్ మార్నింగ్ సీతంపేట ప్రోగ్రాం నీ సకస్స్ చేసే విధంగా గా కృషి చేయాలి అని కార్యకర్తలకు పిలుపు కె ఎస్ఎస్ అధ్యక్షులు దమయంతి పవన్, మురళి, చెంద్రశేఖర్ లు పిలుపు నిచ్చారు. ఒక సామాన్యుడు కి అన్నీ పథకాలు చేరువ అయ్యేలా మనం అందరం కృషి చెయ్యాలి, మహాశక్తి సూపర్ సిక్స్ పథకాలు ప్రతి గిరిజనులకు అర్థం అయ్యేలా వివరించటం జరిగింది .. వారపు సంతకి వచ్చిన వారికి వసతి గృహం, టాయిలెట్స్ ఏర్పాటుకు కృషి చేస్తాం అని జయకృష్ణ చెప్పటం అది ఆయన సొంత నిధులతో చేస్తాను అని మాట ఇవ్వటం జరిగిందన్నారు. రాష్టంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి ప్రజలకు అమలు చేయడంలో విఫలం అయిందని రాబోయే రోజులో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన మరుక్షణమే మహిళలకు, రైతులకు ఇచ్చిన మేనిపెస్టోలో హామీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు వైసీపీ ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గత తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు పెద్ద పీటా వేసిందని రాష్టంలో మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు ఎన్నో



కార్యక్రమాలు చేశామని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని రాబోయే 2024వ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా అందిస్థామని మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్న వారికి 15000 రూపాయలు అందిస్తాని ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకి 1500 రూపాయలు అందిస్తామని భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు టీడీపీ చేస్తుందని టీడీపీకి మహిళలందరు అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ఐటీడీపీ కోఆర్డినేటర్ ఇమరక పవన్, చంద్ర శేఖర్, మురళీ కె ఎస్ ఎస్ దమయంతి, తది తరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోంది

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శనివారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మద్దిల రమణ మాట్లాడుతూ. రోజు రోజుకి మార్కెట్లో ధరలు విపరీతంగా పేరుగుతు న్నాయని, వీటికి అనుగుణంగా ఆశావర్కర్లకు కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, ఒకే యాప్ లో పనులు చేపట్టాలని అర్హత కలిగిన ఆశా వర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా తీసుకోవాలని ఏఎన్ఎం ల నియామకానికి జరిగే ఎగ్జామ్లో ఆశా వర్కర్లకు వెయిటేజ్ ఇవ్వాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి దహన ఖర్చులు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని ఇది నిర్వహణలో చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర దిమాండ్ల పరిష్కారానికి సీఐటీయూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, ఓ పక్క యూనియన్ ప్రతినిధులతో చర్చిలకు పిలిచి తిరిగివస్తున్నటువంటి యూనియన్ ప్రతినిధులను ఆశావర్కర్ల నాయకులను పోలీసులతో అరెస్టు చేయించిందని దీనికి నిరసనగా 9.10 తేదీల్లో రాష్ట్ర




వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ ముత్యాలు, ఆశా వర్కర్లు యూనియన్ నాయకులు బి విమల, వి రమణమ్మ, కే రాజేశ్వరి, ఆర్ శ్రావణి, ఎల్ యోగిని, కే లక్ష్మి ఎస్ కన్నమ్మ టీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల చెంతకే ప్రభుత్వ సేవలు
### - ప్రజల బాగు కోరే ప్రభుత్వాన్నే ఎన్నుకోండి
### - రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

**చీపురుపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** సామాన్య ప్రజల కష్టాలను తొలగించి, వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలన్న గొప్ప ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గ్రామంలో ప్రజల సేవ కోసం పదిమందికి పైగా సచివాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో వాలంటీర్లను నిరంతరం అందుబాటులో ఉంచారని, సచివాలయ వ్యవస్థ యావత్ దేశానికి ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. మండలంలోని రావివలసలో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులు, దళారులు లేకుం డా, ఎటువంటి లంచాలకు అవకాశం ఇవ్వకుండా, అర్హులందరికీ సంక్షేమ పథకా లను అందజేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రతినెలా ఇంటి వద్దకే పింఛన్ పంపిస్తూ వృద్ధులను, దివ్యాంగులను ఆదుకుంటున్నారని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కారణంగా ప్రజల ఆర్థిక స్థితిగతులు గణనీయంగా వృద్ధి చెందాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎవరైనా చనిపోతేనే వేరొకరికి పెన్షన్ వచ్చేదని, కానీ తమ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రజల బాగోగులు చూసే ప్రభుత్వానికే అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వయసు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆధార్ కార్డులో తక్కువగా నమోదైన వారికి, వైద్య పరీక్షల ద్వారా వయసును నిర్ధారించి, పింఛన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీనికోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసి జిల్లా కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు



నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గ్రామ స్మశానానికి రోడ్డును మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంబేద్కర్ కమ్యునిటి హాల్ మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపి బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి పిల్లలు కూడా బాగా వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడకుండా ఇంటివద్దనే పింఛన్లు పంపిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ , జడ్పీ సీఈవో కే రాజ్ కుమార్, ఆర్డిఓ బి.శాంతి, ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, ఎంపీడీవో డి.శ్వేత, తాసిల్దార్ ఎన్ .ప్రసాదరావు, సర్పంచులు, ఎంపీటీసీ లు, పార్టీ నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేల బావి వద్ద కాలు జారీ వ్యక్తి మృతి

**బాడంగి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని పూడి వలస గ్రామంలో నేల బావిలో దామోదరి పత్రుని రామారావు(65) మృతి చెందాడు శనివారం పోలీసుల తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గ్రామంలోని నేల బావిలో ప్రతిరోజు గృహ అవసరాలకు మంచినీరును వాడుతూ ఉంటారు అదేవిధంగా భావి వద్ద స్నానాలు చేస్తూ ఉంటారని మృతుడు రామారావు కూడా స్నానం కోసం వచ్చి కాలుజారి నేల బావిలో పడి మృతి చెందాడని ఎస్ ఐ ఆర్ జయంతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు మృతుడు సొంత గ్రామం పూడి వలస కాగా విశాఖపట్నంలోని మల్కాపురంలో కుటుంబం ఉంటుందని స్వగ్రామునకు తరచూ రాకపోకలు ఉంటాయని దానిలో భాగంగా స్వగ్రామం వచ్చి స్నానం కోసం వెళ్లి నేల బావి లో కాలు జారి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెల కొన్నాయి.



